తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
26 నవంబర్ 2025
పేజీలు : 11
Follow :



## ఎస్‌హెచ్‌జిలకు

# ప్రభుత్వ అండ


**మహిళా సంఘాల గ్రూపులకు భారీ రుణాల మంజూరు**

**టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**



**సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 25 (జనం సాక్షి)**
స్వయం సహాయక సంఘాల ప్రభుత్వ అండగా నిలుస్తుందని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణంలోని పాత జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన స్వయం సహాయక సంఘాల గ్రూపులకు రూ: 314.31 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాలు పండగ వాతావరణంలో విజయవంతమయ్యాయని, మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. మహిళ సహాయక సంఘాల గ్రూపుల మహిళలు ఇందిరమ్మ చీరల పంపిణీలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, ఆరోగ్యంగా ఉండాలని, ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో మహిళ ఆర్థిక ప్రగతిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు. మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కోళ్ళ పెంపకం, డైరీ ఫార్మ్, క్యాంటీన్ ఇతర వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేయడం జరిగిందని, మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మహిళలు వ్యాపారరంగంలో రాణించేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని, వడ్డీ లేని రుణాలు అందించడం ద్వారా మహిళలను ఆర్థికంగా బలపర్చే దిశగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కార్యక్రమంలో పిడి డిఆర్డిఓ జ్యోతి, అదనపు డిఆర్డిఓ సూర్యారావు, ఆత్మ కమిటీ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు,మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి, స్వయం సహాయక సంఘాల సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మిగతా 11 పేజీలో..



# ఖాళీ కుర్చీ

- పత్తాలేని ఫారెస్ట్ ఆఫీసర్స్
- ఆఫీసులో ఖాళీ కుర్చీల దర్శనం
- కనీసం అటెండర్ కూడా లేని దుస్థితి



**హుస్నాబాద్ నవంబర్ 25 జనం సాక్షి :**
ఫారెస్ట్ ఆఫీసుకు ప్రజలతో పెద్దగా కనెక్టివిటీ ఉండదు.. ఇదే అదునుగా భావించినటువంటి అటవీ శాఖ అధికారులు కనీసం ఆఫీస్ కి కూడా రాకుండా ఉంటున్నారని తెలుస్తోంది. ఎప్పుడు అక్కడికి వెళ్లినా ఖాళీ కుర్చీల దర్శనమిస్తున్నాయని, కనీసం అటెండర్ కూడా లేకపోవడంతో, అసలు అటవీశాఖ అధికారులు డ్యూటీకి వస్తున్నారా లేదా అనే అనుమానాలు ప్రజల్లో రేకెత్తిస్తున్నాయి. కనీసం ఫోన్ చేసిన అధికారులు రెస్పాండ్ అవ్వకపోవడం, అంతేకాకుండా అధికారుల మధ్య కూడా సమన్వయ లోపం ఉన్నట్టు తెలుస్తోంది. ఒకరికొకరు సహకారం అందించుకుంటూ ఆఫీసుకు డుమ్మా కొడుతున్నట్టు తెలుస్తోంది. అంతేకాకుండాపై అధికారులు మహిళా అధికారులను కూడా వేధింపులకు గురి చేస్తున్నట్టు కూడా ఆరోపణలు వస్తున్నాయి. మరి దీనిపై పై స్థాయి అధికారులు విచారణ చేసి అసలు ఫారెస్ట్ అధికారులు ఫీల్డ్‌లో ఉంటున్నారా? ఇంటి వద్ద ఉంటున్నారా? అనేది విచారణ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉదండాపూర్ నిధుల ఫైలుకు

# క్యాబినెట్ ఆమోదం

**ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**



**జడ్చర్ల, నవంబర్ 25 (జనంసాక్షి):** ఉదండాపూర్ రిజర్వాయర్ భూ నిర్వాసితుల ఆర్అండ్ఆర్ నిధుల ఫైల్ కు మంగళవారం క్యాబినెట్ లో ఆమోదం (అప్రూవల్) లభించిందని త్వరలోనే ఉదండాపూర్ వాసులతో కలిసి పెద్ద పండుగ చేసుకుంటామని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా ఆర్థిక అభ్యున్నతి, స్వావలంబన లక్ష్యంగా స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ సంఘాల పునర్జీవనానికి కృషి చేస్తుందని అన్నారు. మంగళవారం జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రూ. 3.73 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కును ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అక్కడే ఆశా వర్కర్లకు యూనిఫామ్ చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మహిళా సంఘాలను నిర్లక్ష్యం చేసి మరుగున పడేశారని, మిగతా 10లో..




# రైస్ మిల్ దొంగతనం కేసు వేగంగా చేధించిన పోలీసులు

**6 గురు నిందితుల అరెస్ట్**

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 25 (జనం సాక్షి):**
జిల్లాలోని రామాయంపేట మండలం దొంగల ధర్మారం గ్రామంలోని మహేశ్వరి బిన్ని రైస్ మిల్లో జరిగిన దొంగతనం కేసును పోలీసులు వేగంగా చేధించి, మొత్తం 6 గురు నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేరానికి ఉపయోగించిన పనిముట్లు, ఒక గూడ్స్ కోరియర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వివరించారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. 18.11.2025 రాత్రి రైస్ మిల్ షట్టర్ తాళం పగలగొట్టి గుర్తుతెలియని దొంగలు కాపర్ మిగతా 10లో..

## ప్రభుత్వ హాస్టల్స్ అభివృద్ధికి

# దాతలు ముందుకు రావాలి

**- సి.ఎస్.ఆర్. నిధుల ద్వారా విద్యార్థులకు చేయూత - జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 25 (జనం సాక్షి)**
విద్యార్థుల సంక్షేమానికి కార్పొరేట్ సంస్థలు భాగస్వామ్యం కావాలి జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. శనివారం సంగారెడ్డిలోని బీసీ అభివృద్ధి కార్యాలయం ఆధ్వర్యంలో సంగారెడ్డి బీసీ బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణంలోని బాలుర వసతిగృహం విద్యార్థులకు, హాస్టల్ గడ్డ బీసీ బాలికల వసతి గృహం విద్యార్థులకు కిర్బీ సంస్థ, సి.ఎస్.ఆర్. నిధుల ద్వారా స్టెయిన్లెస్ స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, స్కూల్ బ్యాగులు, ట్రంక్ బాక్సులను, జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణంలో కావడం కోసమే కార్పొరేట్ సంస్థల సహకారంతో ఉపకరణాలు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు శాత శాతం ఉత్తీర్ణమి సాధించాలని, మంచి మార్కులు విద్యార్థులు సాధిస్తే మరోసారి వచ్చే విద్యార్థులకు



ఘనంగా సన్మానించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ప్రావిణ్య ప్రసంగం విద్యార్థుల్లో ఉత్తేజం నింపింది. అనంతరం హాస్టల్ విద్యార్థు లతో కలిసి , వారి మధ్య కూర్చొని వాళ్లతో పాటు అల్పాహారం తీసుకు న్నారు. బిసి సంక్షేమా ధికారి జగదీశ్ మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహం విద్యార్థులకు కిర్బీ సంస్థ ద్వారా సిఎస్ఆర్ నిధులతో పంపిణీ చేసిన ఉపకరణాలు , విద్యా సౌకర్యాలకు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. కిర్బీ సంస్థ వైస్ ప్రెసిడెంట్ రాజ మహేంద్ర , హెచ్ ఆర్ నాగరాజు , వార్డెన్ గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల కోసమే చీరలా.? : బిఆర్ఎస్



**కృష్ణ, నవంబర్ 25 (జనం సాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికలు ఎన్నికలలో ఓట్లు దండుకోవాలని దురుద్దేశంతోనే ఇప్పుడు ఇందిరమ్మ చీరల పంపిణీ మొదలుపెట్టారంటూ కృష్ణ మండలం బిఆర్ఎస్ నాయకులు మ్యాకల్ భీమా ఆరోపించారు. ఇప్పుడు ఏ పండుగలున్నాయని..?? ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నారా. అంటూ ఆయన విమర్శించారు. లోకల్ బాడీ ఎన్నికలు రావడంతో ఈ బతుకమ్మ పండుగ జరుపుకుంటారని ఆయన దుయ్యబట్టారు. గత రెండు సంవత్సరాల నుండి ఊరిస్తూ.. ఊరిస్తూ నేడు స్థానిక సంస్థలు ఎన్నికలు నోటిఫికేషన్ విడుదల చేస్తూ ఓట్ల రాజకీయాలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. డ్వాక్రా మహిళలకు మాత్రమే ఇందిరమ్మ చీరాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు..? 6 గ్యారంటీలు ఊసే లేదని మహిళలకు 2500, తులం బంగారం, స్కూటీలు 4000 పెన్షన్ ఎక్కడ..? అని ఆయన ప్రశ్నించారు. రుణమాఫీ, నిరుద్యోగ భృతికడని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని అని అంటూ ఆయన డిమాండ్ చేశారు.

## లక్ష్మీపూర్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ



**నారాయణపేట నవంబర్ 25(జనం సాక్షి): నారాయణపేట** మండల్ లక్ష్మీపురం గ్రామంలో మంగళవారం మహిళా శక్తి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. మహిళా సంఘాల సభ్యులు నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి ఎమ్మెల్యే గారి వ్యక్తిగత సల హాదారుడు చిట్టెం మాధవ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయ శరణప్ప, ఆర్టీవో మెంబర్ పోషలా రాజేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల మధుసూ దన్ రెడ్డి పాల్గొన్నారు.

## తంగిడిలో మహిళలకు చీరల పంపిణీ



**కృష్ణ నవంబర్ 25 (జనం సాక్షి):** కృష్ణ మండల మండల మహిళా సంఘం ఆధ్వర్యంలో మండలంలోని తంగడిగి గ్రామంలో మంగళవారం మహిళా సంఘం సభ్యులకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపి ఎం.బస్వరాజు, పంచాయితీ సెక్రటరీ వీరేష్, విఓఏ అనిత, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పేటలో నేడు శ్రీవల్లి దేవాసేన సుబ్రహ్మణ్యం స్వామి కల్యాణోత్సవం



**నారాయణపేట నవంబర్ 25(జనం సాక్షి):** నారాయణపేట పట్టణంలోని సుబ్రహ్మణ్య స్వామి షష్టి సందర్భంగా బాపునగర్ హనుమాన్ దేవాలయంలో భక్తులు సామాల వారి కుటుంబికుల ఆధ్వర్యంలో బుధవారం శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి కల్యాణోత్సవం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఉదయం 6గంటలనుండి మధ్యాహ్నం 1 గంట వరకు శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహిస్తున్నట్లు సామాల మాణిక్యప్ప శ్రీనివాస్ అజయ్ లక్ష్మి నారాయణ తెలిపారు. భక్తులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# ఇందిరా మహిళాశక్తి ద్వారా ఊరూరా చీరల పంపిణీ



**న్యాల్ కల్, నవంబర్ 25, (జనం సాక్షి) :** ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా.. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మండలంలోని డ్వాక్రా గ్రూపు మహిళా సభ్యులకు ఊరురా చీరల పంపిణీ చేశారు. ఐకెపి ఎపిఎం ధనరాజ్ గిరి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, ఆయా గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ కార్యదర్శులు, అధికార పార్టీ శ్రేణుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అతి త్వరలో గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల నేపథ్యంలో.."ఇందిరా మహిళా శక్తి పథకం" ద్వారా 38 గ్రామ పంచాయతీలకు గాను, 810 మహిళా సంఘాలకు గాను 8682 డ్వాక్రా మహిళలకు చీరలు అందేలా అధికారులు దృష్టి సారించారు. మంగళవారం న్యాల్ కల్, మిర్జాపూర్ (ఎన్), ముంగి, చాల్కి, ముర్తుజాపూర్, మెటల్ కుంట, రేజింతల్, బసంతపూర్, తదితర గ్రామాల్లో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, తాజా మాజా ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సిద్ది లింగయ్య స్వామి, తిరుపతి రెడ్డి, గిరీష్ రావు జోషి, రాజేష్, రాజప్ప, శ్రీనివాస్ రెడ్డి, అడిగప్ప, సురేష్, గ్రామ మహిళా సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం

**- బిసిలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ**

**- 42% బి సి రిజర్వేషన్లకు చట్టబద్రత కల్పించి ఎన్నికలు నిర్వహించాలి**

**- చెరుకు మణికంఠ బిసి కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు**

ఉర్కొండ నవంబర్ 25, (జనం సాక్షి)
సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం చేసిందని,బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసి కామరెడ్డిలో బిసి డిక్లరేషన్ ప్రకటించి ఎన్నికల్లో బీసీల ఓట్లతో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీ వందలసార్లు చట్టబద్దంగా 42% బిసి రిజర్వేషన్లను కల్పిస్తామని 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిపిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ మంత్రివర్గంలో రెండుసార్లు తీర్మానం కూడా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను రాజకీయంగా అణిచివేసేందుకు ప్రభుత్వం జీవో 46ను తీసుకువచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర బీసీ సంఘం కార్మిక సంఘం అధ్యక్షులు చెరుకు మణికంఠ అన్నారు. సందర్భంగా మాట్లాడుతూ బీసీ రిజర్వే షన్లను 22 శాతానికి తగ్గిస్తూ ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవో 46ను వెంటనే రద్దు చేయాలని సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్లకు సంబంధించిన కేసు హైకోర్టు లో విచారణలో ఉండగానే 22% బి సి రిజర్వేషన్ల లో ఎన్నికలకు పోవాల్సిన అవసరం ఎందుకు వచ్చిందో ప్రభుత్వం బీసీ సమాజానికి సమాధానం చెప్పాలనీ, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు అన్యాయం చేసి అగ్రవర్ణాల వారికే ప్రాముఖ్యం ఇచ్చే కుట్రలో భాగమే ప్రభుత్వం 46 జీవో తీసుకువచ్చిందని ఈ సమావేశం ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పు పట్టినది తక్షణమే 46 జీవోను ప్రభుత్వం రద్దు చేసి ఎన్నికల కన్నా ముందు కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానం ప్రకారం 42% బి సి రిజర్వేషన్లకు చట్టబద్రత కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని చెరుకు మణికంఠ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రిజర్వేషన్లు కల్పించని ఎడల రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలతో పెద్ద ఎత్తున శాంతియుతంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బీసీల ఆగ్రహానికి ప్రభుత్వం గురికావాల్సి వస్తుందని సమావేశంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. బీసీ జేఏసీ సంఘాల జాతీయ, రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణా మండల కన్నడ కష్టాలు

**విద్యార్థుల పరిస్థితి అయోమయం**

**ప్రభుత్వాలు సహకరించాలి**

**కర్ణాటక రాయచూర్ రక్షణ వేదిక రాజ్య ఉపాధ్యక్షులు వినోద్ కుమార్‌కు వినతి**



**కృష్ణ, నవంబర్ 25 (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కర్ణాటక సరిహద్దులోని కృష్ణా మండలం పరిధిలోని 13 గడినాడు కన్నడ పాఠశాలలు ఉన్నాయి.ఇక్కడి పాఠశాలలు 50 సంవత్సరాల నుండి కర్ణాటక ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉద్యోగం చదువు పరంగా, ఉద్యోగపరంగా, మౌలిక వసతులు కల్పించక పోయిన ఇక్కడి పాఠశాలలు కన్నడ మాధ్యమంలోనే బోధన కొనసాగిస్తున్నారు. అలాంటి పరిస్థితిలో కన్నడ మాధ్యమం విద్యార్థులు అటు తెలుగు, ఇటు కన్నడ, చదివిన ఫలితం లేకుండా పోయింది.10 వ తరగతి తరువాత విద్యార్థులు ఉన్నత చదువుల కోసం కర్ణాటకకు వెళ్లిన అక్కడి ప్రభుత్వం హాస్టల్, స్కాలర్‌షిప్, బస్ పాస్‌ల, ఉద్యోగంలో ఎలాంటి రిజర్వేషన్ ఇవ్వ కున్న ఇక్కడి పాఠశాలలు మాత్రం కన్నడ మాధ్యంలోనే కొనసాగుతున్నాయి. తమకు అన్యాయం జరుగుతుందని విద్యార్థులు చెబుతున్న పట్టించుకునే నాథుడు కరువయ్యారు. కర్ణాటక ప్రభు త్వం ఉద్యోగంలో 5శాతం, నాగరిక సేవా చట్టం 1977కి సవరణ చేసి నియమం 9 (1) (సి) చేర్పించడం జరిగింది. అమల్లోకి తెచ్చిన అది ఇంత వరకు కాగితాలకే పరిమితమయింది .5శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కర్ణాటక రక్షణ వేదిక రాజ్య ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఒక ఉద్యోగంలో 5శాతం నాగరిక సేవా రిజర్వేషన్ ఇవ్వక పోతే ఇక్కడి కన్నడ మాధ్యమం 13 పాఠశాలలను మూసివేసే పరిస్థితి ఉంటుందని విద్యార్థుల సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కన్నడ మాధ్యమం పాఠశాలలు మూత పడకుండా కన్నడ చదివిన వారికి ఉద్యోగాలు లభించేలా త, కన్నడ ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.ఈ కార్య క్రమంలో ఉప్పర్ భీమశంకర్ , మహేష్ నాయక్,పాల్గొన్నారు.

# క్షయ రహిత గ్రామంగా చేయాలి

**జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి**



**నాగర్ కర్నూల్, నవంబర్ 25(జనంసాక్షి):**
క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి ఒక్కరు తమ ప్రాంతాన్ని క్షయ రహిత గ్రామంగా చేయాలనే లక్ష్యంతో వైద్య సిబ్బంది పని చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్ తెలిపారు. ప్రధాన మంత్రి టీబి భారత్ అభియాన్‌లో భాగంగా ఈరోజు తెలకపల్లి మండలంలోని గడ్డంపల్లి గ్రామములోని గడ్డంపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆవరణలో క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ, క్షయ వ్యాధి అనుమానితులందరినీ గ్రామంలో ఏర్పాటు చేసిన శిబిరానికి తరలించి ఎక్స్రే పరీక్షలు నిర్వహించడం ద్వారా ప్రాథమిక దశలోనే క్షయ వ్యాధినీ నిర్ధారించి వెంటనే సంపూర్ణ చికిత్స అందించడం ద్వారా క్షయ వ్యాధిని అంతం చేయగలమని తెలిపారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వ్యాధిగ్రస్తులకు, వ్యాధి నుంచి తొందరగా కోలుకోవడానికి పోష కాహార కిట్‌ను అందజేస్తున్నామని తెలియజేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈరోజు శిబిరంలో 155 మందికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివరాజ్, భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ డాక్టర్ పవన్ కళ్యాణ్, ఎంపీహెచ్ఈఓ దేవేందర్, టిబి సూపర్వైజర్ శ్రీను, సూపర్వైజర్ అంజనమ్మ, ఎం ఎల్ హెచ్ పి వసంత, ఏఎన్ఎం పరిమళ, బాలమనే మ్మ, ఎక్స్ రే టెక్నీషియన్ అమన్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# రోడ్డుపై ధాన్యం కుప్పలు వాహనదారుల కుటుంబాల్లో కన్నీరుగా మారొద్దు

**జిల్లా ఎస్పీ సునిత రెడ్డి**
**అమాయక ప్రజల ప్రాణాలు రోడ్లపై కుప్పలవద్ద ఆగిపోవద్దు**
**ధాన్యం ఆరబెట్టడానికి ప్రత్యామ్నాయ ప్రదేశాలు వాడండి**
**ప్రమాదాల నివారణలో రైతులే మొదటి భాగస్వాములు**



**వనపర్తి బ్యూరో నవంబర్ 25 జనంసాక్షి**
రోడ్లపై ధాన్యాన్ని పోసి కళ్ళాలుగా మార్చడం వాహనదారుల ప్రాణాలకు నేరుగా ప్రమాదమవుతుంది. రాత్రివేళల్లో ధాన్యం కుప్పలు గుర్తుపట్టలేక, తీవ్రమైన ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్లపై ధాన్యం పోయకుండా, ప్రత్యామ్నాయ ప్రదేశాల్లో ఆరబెట్టాలని రైతులు బాధ్యతతో వ్యవహరించాలి. ప్రజల ప్రాణాలు కాపాడడం అందరి బాధ్యతని జిల్లా ఎస్పీ ,సునీత రెడ్డి, అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం కేవలం నిర్లక్ష్యం కాదు అది ప్రాణాంతకం రాత్రివేళల్లో స్పష్టంగా కనిపించక, వాహనాలు ధాన్య కుప్పలకు ఢీకొని ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు మనందరినీ కలచివేస్తున్నాయి. రోడ్లపై ధాన్యం పోసి కల్లాలుగా మార్చడం వల్ల వాహనదారులు రాత్రి సమయాలలో గమనించక ప్రమాదాలు జరిగి చనిపోతున్నారు. రైతులు బావుల దగ్గర ఇండ్ల వద్ద లేదా సొంత పొలాల్లో ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ప్రత్యేకంగా కళ్ళాలను ఏర్పాటు చేసుకోవాలని నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి వాహన దారులకు ఇబ్బంది కలిగించి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దని రైతులను కోరారు. రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని వాహనదారులు వాటిని ఢీకొని చనిపోవడం జరుగుతుంది. రోడ్లపై ధాన్యం పోయవద్దని పోలీసు అధికారులు సిబ్బంది గ్రామాలలో రైతులకు విధిగా అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకు రైతులు ప్రజలు సహకరించాలని ఎస్పీ తెలిపారు.




## పేట నియోజకవర్గంలోని మహిళలకు వడ్డీ లేని రుణాలు జమ

**నారాయణపేట నవంబర్ 25(జనం సాక్షి):**
ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించే కార్యక్ర మంలో భాగంగా మంగళవారం నారాయణపేట నియోజకవర్గం లోని 4 మండలాలకు ఒక కోటి 79 లక్షల 217 రూపాయల వడ్డీలేని రుణాలు 2136 మహిళా స్వయం సహాయక సంఘాల బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగిందని మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి ఆదేశాల మేరకు ఆయన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొత్తం 2136 సంఘాలకు గాను 1,79,00, 217 రుణాలు బ్యాంక్ ఖాతాలో జమ అయ్యాయని తెలిపారు. మహిళల ఆత్మగౌరవంలో పాటు ఆర్థిక సుస్థిర ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ మొగులప్ప, డైరెక్టర్ శరణప్ప, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు మాధవ రెడ్డి, డిసి ఎం మాసన్న, జిల్లా మహిళా సమాఖ్య ప్రతిని ధులు అరుంధతి, సుజాత, అంజమ్మ నాలుగు మండలాల ఎ పిఎంలు, ఎన్. నారా యణ, అంజిలయ్య, వెంకట చారి, చెన్నప్ప,సిసిలు శ్రీని వాస్, అశోక్, లక్ష్మి, సుగుణ, హను మంతు, నాలుగు మండలాల మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ విత్తనాల పంపిణీ

**నారాయణపేట నవంబర్ 25(జనం సాక్షి):**
నారాయణపేట మండలంజాజాపూర్ రైతు వేదికలో యాసంగి సీజన్ కు సంబందించి రైతులకు 40 శాతం సబ్సిడీ పై వరి విత్తనాలు ఆర్ఎన్ ఆర్ -15048, 25 కిలోల బస్తాల జాతీయ ఆహార భద్రత పథకంలో బాగంగా రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, మండల వ్యవసాయ అధికారి దినకర్, మాధవ రెడ్డి, పోషల్ రాజేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేష్, అనిల్ కుమా ర్, అంజమ్మ, సుధాకర్, బి అనిల్ కుమార్, రైతులు కోట్ల మధుసూదన్ రెడ్డి, శరణప్ప, నీలి వెంకటేష్, ఆలుగడ్డ రవి, రాములు, తిరుమలప్ప తదితరులు పాల్గొన్నారు.






## గ్రామాలలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణి



**చిన్నంబావి నవంబర్ 25 (జనం సాక్షి)**
చిన్నంబావి మండల కేంద్రంలోని కాలూరు, పెద్దమారు, కొప్పునూరు, బెక్కెం, మియాపూర్త, దగడపల్లి తదితర గ్రామాలలో ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమం పట్ల నిబద్ధతగా పనిచేస్తుందని మహిళా సాధికారతనే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతోందని రాష్ట్ర ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాల అక్క చెల్లెళ్లకు ఇందిరా మహిళా శక్తి పేరుతో చీరలను గ్రామాలలో పంపిణీ చేశారు. గ్రామాలలోని దాదాపు మహిళా సంఘాలలో ఉన్నటువంటి ఆడపడుచులందరికీ చీరలు పంపిణీ చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ నాయకులు అన్నారు. చీరలు తీసుకున్న ప్రతి మహిళ కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రారెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బంగారి నరసింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు, హనుమంతరావు, చుక్కారావు, తేజ రెడ్డి, రాజ్ కుమార్, జ్యోతి గౌడ్, మందడి కృష్ణ, ఉమేష్ నాయుడు, నరేందర్ గౌడ్, వడ్డేమాన్ బిచ్చన్న, తగరం రవి, మహిళా సంఘాల మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 25(జనం సాక్షి):**
నారాయణపేట పట్టణానికి చెందిన ఇద్దరికీ ఊట్కూర్ మండలం బిజ్వార్ గ్రామానికి చెందిన ఒకరికి పాలమూరు ఎంపి డి కే. అరుణ బుధవారం తన క్యాంపు కార్యాలయం లో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం బిజ్వార గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి కి 60వేల రూపాయల చెక్కు,అలాగే నారాయణపేట పట్టణానికి చెందిన కమలాపూర్ సదానందకు 15 వేలు,దావాల్జి కి 5వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపి సూచించారు. పేదవారికి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ఎంపి అరుణమ్మకు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై వరి విత్తనాల పంపిణీ




**మాగనూర్ నవంబర్ 25 (జనం సాక్షి)**
మాగనూర్ రైతు వేదికలో రైతులకు మంగళవారం సబ్సిడీపై వరి విత్తనాలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ పంపిణీ చేశారు. 40 శాతం సబ్సిడీ పై వరి (ఆర్ ఎన్ ఆర్ 15048) రకం విత్తనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎడి.నాగేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్, ఎఈఓ పవన్, అపర్ణ, కాంగ్రెస్ ,మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు డి ఆనంద్ బివిఎన్ నరేష్ రైతులు ఉజ్జల్లి వెంకటయ్య బొంబాయి మురళి పెద్దింటి మారుతి పుంజనూరు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల బస్సు డ్రైవర్ సహాసానికి ప్రశంస

**విద్యార్థులను కాపాడిన డ్రైవర్‌కు సత్కారం**

**జహీరాబాద్, నవంబర్ 25(జనం సాక్షి)**
జహీరాబాద్ పట్టణ శివారులోని రాహుస్ పాఠశాల బస్సులో సోమవారం మంటలు చెలరేగగ. సమయస్ఫూర్తితో తన ధైర్య సాహసాలతో అందులో వున్న విద్యార్థులను బస్సు డ్రైవర్ కాపాడాడు. ఈ సందర్భంగా రావూస్ ఇంటర్నే షనల్ స్కూల్ ఎండీ నిధిన్ రావు ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాలలో డ్రైవర్ దత్తును శాలువాతో సన్మానించి నగదు బహుమతి అందజేశారు. డ్రైవింగ్ తోపాటు విద్యార్థుల ప్రాణాలు కాపాడేందుకు బస్సులో మంటలు చెల్లరేగుతున్న ధైర్యంతో మంటలు అదుపు చేశారని ప్రశంశించారు. ప్రమాదం నుంచి 36 మంది చిన్నారులను కాపాడడం స్ఫూర్తిదాయకమని ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు.





# మాట నిలుపుకునేదే కాంగ్రెస్

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్

**మాగనూర్ నవంబర్ 25 (జనం సాక్షి)**

ఇచ్చిన మాట నిలుపుకునేదే కాంగ్రెస్ ప్రభుత్వం అని మాగనూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశానుసారం మంగళ వారం గ్రామ పంచాయతీ ఆవరణలో చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేసి మహిళల ఆత్మగౌరవం పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దండు ఆనంద్, నాయకులు చక్రపాణి రెడ్డి, ఎం లక్ష్మన్న , ఉదయ్ కుమా ర్, వాకటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాజు, నరసింహారెడ్డి, డి.సత్యనారాయణ, యు.కృష్ణయ్య,, బివిఎన్ నరేష్ , ఐకెపి సిబ్బంది మండ ల మహిళా సమైక్య అధ్యక్షు రాలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## యూనిటీ మార్చ్‌లో యువకుల ఉత్సహం

- పాల్గొన్న కళాశాలల,ఉపాధ్యాయులు,విద్యార్థులు



**జహీరాబాద్, నవంబర్25 (జనం సాక్షి)**

జహీరాబాద్ పట్టణం యూనిటీ మార్చ్ కార్యక్రమంలో విద్యార్థులు, అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని మెథడిస్ట్ రూరల్ హైస్కూల్ నుంచి బాగారెడ్డి స్టేడియం వరకు ఐక్యత మార్చ్ ర్యాలీ చేపట్టారు. యూనిటీ మార్చ్ లో విద్యార్థులు జాతీయ జెండాలు ప్రదర్శిస్తూ ఉక్కుమనిషి ఐక్యత స్ఫూర్తిని చాటి చెప్పారు.పట్టణంలోని వివిధ కళాశాలల విద్యార్థులు,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం స్టేడియం మైదానంలో జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి నేతృత్వంలో విద్యార్థులు ,ఉపాధ్యాయులతో ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సదాశివపేట నవంబర్25(జనం సాక్షి)**

ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సదాశివపేట పట్టణ, మండలానికి చెందిన లబ్ధిదారులకు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం సీఎం సహాయనిది నుండి 50 మందికి మంజూరైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన వారందరికీ సిఎం ఆర్ఎఫ్ చెక్కులు అందేలా కృషి చేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం పేద ప్రజలు మాత్రమే అర్జీలు పెట్టుకుంటారని, కాబట్టి వీలైనంత త్వరగా వారికి నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, మండల అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆరిపోద్దిన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడిల సుమిత్ర సుధీర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, మాజీ రైతు సమన్వయ అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుధాకర్, మండల యువత అధ్యక్షుడు నరేష్ గౌడ్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కామిల్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ పాలనలో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి

**వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి**









**వనపర్తి బ్యూరో నవంబర్25 జనంసాక్షి**

ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడమే కాకుండా అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మహిళలకే ఇచ్చి మహిళలకు పెద్దపీట వేయడం ద్వారా ఇందిరమ్మ పాలనలో మహిళలు ఆర్థిక సాధికారత సాధించడమే కాకుండా వారి కుటుంబాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. మంగళవారం పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాలకు సంబంధించిన ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని పెబ్బేరు మండలం వల్లపు రెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించగా శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి మొదటి సంతకం మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం పై పెట్టడం జరిగిందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్, ఆరోగ్యశ్రీ పథకాన్ని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచడం, అర్హులైన ప్రతి కుటుంబానికి తెల్లరేషన్ కార్డు, రేషన్ కార్డులోని సభ్యులు ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతోందన్నారు. రైతులకు రైతు భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు క్వింటాలుకు 500 బోనస్ వంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అన్ని అభివృద్ధి కార్యక్రమాలు మహిళలకే ఇస్తున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, పాఠశాలలకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకే ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు ఏకరూప దుస్తులు, వడ్ల కొనుగోలు కేంద్రాలు మహిళలకే అప్పగించడం, ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేరున మంజూరు చేయడం, పెట్రోల్ పంపు, ఆర్టీసీ బస్సులకు యజమానులు చేయడం, సోలార్ యూనిట్, మహిళా క్యాంటీన్ లు తదితర అన్ని రంగాల్లో మహిళలకే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల నేడు మహిళలు ఆర్థికంగా ఎదగడమే కాకుండా వారి కుటుంబాలు, తద్వారా గ్రామాలు బాగుపడుతున్నాయని వివరించారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, తద్వారా రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామం లేదని చెప్పారు.18 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి మహిళకు నాణ్యమైన ఇందిరమ్మ చీర ఇవ్వడం జరుగుతుందని, ఇది మహిళా సంఘాల సభ్యుల ఆత్మగౌరవం ఇనుమడింపజేస్తుందనీ పేర్కొన్నారు.వనపర్తి జిల్లాలోని మహిళా సంఘాలకు రూ. 3.12 కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరిగిందని అందులో వనపర్తి నియోజకవర్గానికి రూ. 1,24,95,000 లు మహిళల ఖాతాల్లో జమచేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల మహిళా సమాఖ్య సభ్యుల ద్వారా ఎంపిక చేసినవి నాణ్యమైన చీరలు ఇందిరా మహిళా శక్తి చీర గా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘంలో చేరడం వల్ల చాలా లాభాలు ఉన్నాయని అందువల్ల ప్రస్తుతం మహిళా సంఘాల్లో లేని వాళ్ళని సైతం సంఘంలో చేర్చుకోవాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులకు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు క్యాంటీన్ లు, పెట్రోల్ బంక్, ఆర్టీసీ బస్సులు, వడ్ల కొనుగోలు కేంద్రాలు వంటి పనులు అప్పజెప్పడం జరుగుతుందని ఇంకా ఏదైనా వ్యాపారం చేయాలని ఆసక్తి ఉంటే తగిన నైపుణ్య శిక్షణ ఇప్పించి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.

**మహిళా సంఘాలకు రూ. 3.12 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కు అందజేత**

ఇంతకు ముందు ఈ సంవత్సరంలోనే వనపర్తి జిల్లాకు 20 కోట్లు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పుడు ఏప్రిల్ 2025 నుండి జూలై 2025 వరకు 3 నెలలకు 3.12 కోట్లు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు. ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల బాలికల వసతి గృహం ప్రారంభోత్సవం చేసిన శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పెబ్బేరు మండలంలో ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో రూ. 3.00 కోట్ల నిధులతో నిర్మించిన వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహాన్ని మంగళవారం వనపర్తి శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ తో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు.విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత లక్ష్యాలు సాధించాలని శాసన సభ్యులు సూచించారు.ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఓ ఉమాదేవి, బి.సి. సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, అడిషనల్ డి ఆర్ డి ఓ సరోజ పెబ్బేరు తహసిల్దార్ మురళి, శ్రీరంగాపూర్ తహసిల్దార్ రాజు, ఎంపీడీఓ వెంకటేష్, మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య చైర్మన్ స్వరూప, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు శ్రీలత, పద్మమ్మ, అక్కమ్మ, మహిళా సంఘాల సభ్యులు, మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఎస్పీ ఆఫీస్‌లో ఉన్న వివిధ విభాగాలను పరిశీలించిన ఎస్పీ

**నాగర్ కర్నూల్, నవంబర్ 25(జనంసాక్షి):**

ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాగర్ కర్నూల్ జిల్లాకు కేటాయించినటు వంటి నూతన ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ జిల్లా ఎస్పీ ఆఫీస్‌ని వివిధ విభాగాలను పరిశీలించి జిల్లా ఎస్పీ ఆఫీసులో పనిచేసే ఆఫీసర్స్‌కి మరియు సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు, డిసిఆర్బి సిఐ ఉపేందర్ రావు, ఎస్బి ఎస్సై పర్వతాలు పాల్గొనడం జరిగింది.





# ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం వైఫల్యం

## జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి



**వనపర్తి బ్యూరో నవంబర్ 25 జనంసాక్షి**
వరి ధాన్యం కొనుగోలులో కాంగ్రేస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని,జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి విమర్శించారు. మంగళవారం బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆర్. అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో గోపాల్పేట మండలం బుద్ధారం, చాకలి పల్లి రేవల్లి మండలం నాగపూర్ గ్రామాలలో కొను గోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ సీజన్లో దిగుబడి అయిన వరి ధాన్యానికి తగినన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాం అని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు కానీ వాస్తవానికి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే బుద్ధారం కొనుగోలు కేంద్రంలో దొడ్డు వడ్లను దాదాపు 40 రోజులుగా అనేక మంది రైతులు సొంత పని వదిలేసుకొని కాంటా కొరకై ఎదురుచూడడం దారుణమని కొనుగోలు కేంద్రాలలో రైతులకు కనీస అవస రాలు తాగడానికి మంచినీరు ఒక టెంట్ కూడా వేయలేని అధ్వాన్న పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని సుత్తిలి దారం దబ్బునం కూడా రైతులే భరిస్తున్నా రని కాంటాలు చేయాలంటే సిబ్బందికి రైతులు డబ్బులు ఇవ్వాల్సివస్తుందని ఇది కాంగ్రెసు మార్కు ప్రజా పాలనకు అద్దం పడుతుందని, కొనుగోలు కేంద్రాలలో ధాన్యం రవాణాకు లారీలు అందుబాటులో లేవని రైస్ మిల్లర్లు సకాలంలో ధాన్యాన్ని దించుకోకపోవడంతో లారీలు ఓనర్లు నిరాకరిస్తున్నారని, వెంటనే కలెక్టర్ ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు, శాసనసభ్యులు తగు చర్యలు తీసుకొని నెలల తరబడి కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని కాంటాచేసి రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో రైతులతో కలిసి భారతీయ జనతా పార్టీ ఆందోళన నిర్వహిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు జిల్లా కోశాధికారి బండారు కుమారస్వామి బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాకాసి అరవింద్ రెడ్డి నాయకులు కృష్ణ జమ్ములు శ్రీశైలం పరశురాముపాల్గొన్నారు.



## నూతన శివాలయం నిర్మాణం

**గద్వాల టౌన్ నవంబర్ 25 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని 20వ వార్డు నల్లకుంట కాలనీలో నూతన శివాలయం కొరకు ఆలయ కమిటీ సభ్యులు విరాళాలు సేకరిస్తున్నారు. కాకులారం మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి దంపతులు ఆ నూతన శివాలయం దగ్గరకు చేరుకొని రాతి కటకంతో శివాలయ గుడి నిర్మాణాన్ని పరివేక్షించి తన వంతు సహాయంగా 1,50,116 రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. వారికి ఆలయ కమిటీ చైర్మన్ పులిపాటి వెంకటేష్ కమిటీ సభ్యులతో కలిసి ఆలయ అర్చకులతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిపించి తీర్థప్రసాదాలు అందించారు.

## ఎస్ఐ, ఎంపీడీవోను సన్మానించిన బిజెపి నాయకులు



**చిన్నంబావి నవంబర్ 25 జనం సాక్షి**
చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగరాజు మరియు ఎంపీడీవో ఆదర్శ గౌడ్‌ని శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నంబావి మండల ప్రధాన కార్యదర్శి సంపత్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కత్తి జానీ, మండల నాయకులు గోపి నాయుడు, మేకల చెన్నయ్య యాదవ్, జింకల కిరణ్ కుమార్, శివశంకర్, డి ఎన్ రాము, వెంకటయ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియాతో సమయాన్ని వృధా చేయకండి

## జిల్లా ఉపాధి కల్పన అధికారిని డాక్టర్ ఎం ప్రియాంక



**మల్దకల్ నవంబర్ 25 (జనంసాక్షి)**
విద్యార్థులు సోషల్ మీడియా,గేమ్స్ వంటి వాటిలో సమయాన్ని వృథా చేయకుండా,తమ భవిష్యత్తు లక్ష్యాలను సాధించేందుకు ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి డాక్టర్ ఎమ్. ప్రియాంక తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, మంగళవారం మల్దకల్ మండలంలోని తాటికుంట ఎంపీహెచ్‌ఎస్,కుర్తిరావుల చెరువు పాఠశాలల్లో 9,10వ తరగతి విద్యార్థులతో కెరీర్ గైడెన్స్,మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని నినాదంతో ఆమె విద్యార్థులకు వృత్తి అవకాశాలు, సమయపాలన, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, టెక్నాలజీ జ్ఞానం,టీమ్ వర్క్, సమస్య పరిష్కార నైపుణ్యాల అవసరాన్ని వివరించారు. పదవ తరగతి అనంతరం ఎంపీసీ,బైపీసీ,సీఇసీ,ఎంఈ సి,పాలిటెక్నిక్,ఐటిఐ,ఏటీసీ వంటి మార్గాలతో పాటు డేటా సైన్స్,డిజిటల్ మార్కెటింగ్,ఫుడ్ టెక్నాలజీ రంగాల్లో ఉన్న అవకాశాలను కూడా విద్యార్థులకు అవగాహన చేశారు. చదువు కేవలం మార్కుల కోసం కాకుండా,జ్ఞానం,వ్యక్తిత్వ వికాసం,సరైన నిర్ణయాలు తీసుకునే శక్తిని ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతి రోజు పాఠశాలకుహాజరవుతూ,పరీక్షలను ధైర్యంగా రాయాలన్నారు. సోషల్ మీడియాగేమ్స్ వల్ల సమయం వృథా కాకుండా ప్రతిరోజూ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు.

# బీసీలకు కాంగ్రెస్ మోసం చేసింది

**మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి**




**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 25 (జనం సాక్షి):**
బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని బీసీలకు వివరించాలని పార్టీ శ్రేణులకు మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి సూచించారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠరెడ్డి తిరుపతిరెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ అరేళ్ళ మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు పార్టీ నాయకులతో కలసి నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ...బీసీ రిజర్వేషన్ 42% చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. చేగుంట మండలం వల్లభాపూర్ గ్రామంలో ఒక బీసీ వార్డ్ మెంబర్ కూడా రిజర్వేషన్ రాలేదు అన్నారు. అదేవిధంగా శంకరంపేట్ మండలం రుద్రారం గ్రామంలో ఒక బీసీకి కూడా రిజర్వేషన్ వార్డ్ మెంబర్ రాలేదన్నారు. పాపన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో ఒక ఎస్సీ రిజర్వేషన్ వచ్చిందన్నారు. అదేవిధంగా కొత్త లింగాయపల్లి గ్రామంలో ఒక ఎస్సీ రిజర్వేషన్ మాత్రమే వచ్చింది, నర్సింగ్ మండలం జప్తిశివనూర్ గ్రామంలో ఒక బీసీ రిజర్వేషన్ వచ్చింది. ఈ రిజర్వేషన్ ప్రక్రియలో ఎస్సీ ఎస్టీ బీసీలకు తీవ్రమైన అన్యాయం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం పైన ఆరోపణలు చేశారు. సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు విశ్వం ఆర్కే శ్రీనివాస్ భీమరి కిషోర్, మాయ మల్లేశం, మెదక్ మాజీ ఎంపీపీ కిష్టయ్య, మెదక్, హవెలిఘనపూర్, శంకరంపేట్ ఆర్, పాపన్నపేట్ మండల పార్టీ అధ్యక్షులు ఎం.అంజ గౌడ్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, పట్లోరి రాజు, విష్ణువర్ధన్ రెడ్డి, పట్టణ, మండల నాయకులు పాల్గొన్నారు.

# ఉదండాపూర్ నిధుల ఫైలుకు క్యాబినెట్ ఆమోదం

ఇప్పుడు ప్రజా ప్రభుత్వ మహిళల ఆర్థిక పురోగతిని సాధించేందుకు అత్యంత ప్రాధాన్యతను తీసుకుంటూ వడ్డీ లేని రుణాల పథకాన్ని పునరుద్ధరించడంతోపాటు మహిళలకు స్వ యం ప్రతిపత్తిని పెంచే విధంగా వివిధ అవకాశాలను కల్పిస్తుం దని, అందులో భాగంగానే మహిళా సంఘాలకు పెట్రోలు బంకులు, సోలార్ యూనిట్లు మంజూరు చేయడం ద్వారా వారి ఆర్థిక అభివృద్ధికి కొత్త మార్గాలు చూపుతున్నదని అన్నారు. నియోజకవర్గంలోని 3455 స్వయం సహాయక సంఘాలకు మొత్తం రూ. 3.73 కోట్ల వడ్డీ లేని రుణాలను అందించడం జరిగిందని, మహిళల ఆర్థిక స్థిరత్వం, కుటుంబాల అభివృద్ధి, గ్రామీణ సమగ్ర పురోగతిలో స్వయం సహాయక సంఘాల పాత్ర అపారమన్నారు. అలాగే ఉదండాపూర్ భూ నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కి సంబంధించిన ఫైలుకు ఆమోదం (అప్రూవల్) లభించిందని, ఫైల్ పై సీఎం రేవంత్ రెడ్డి సంతకం చేశారని, ఆర్అండ్ఆర్ ప్యాకేజీకి సంబంధించిన శుభవార్తను ఉదండాపూర్ గ్రామస్తులు వింటారని, త్వరలోనే వారితో కలిసి పెద్ద పండుగ చేసుకుంటామని అన్నారు. అనంతరం మండల పరిధిలోని మల్లె బోయిన్ పల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరి ధాన్యాల విత్తనాలను రైతులకు ఎమ్మెల్యే పంపిణీ చేసి మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలు ఉపయోగించి అధిక దిగుబడి సాధించాలని, వ్యవసాయ రంగం బలోపేతం కావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, ఏఎంసీ చైర్ పర్సన్ జ్యోతి రెడ్డి, వైస్ చైర్మన్ రాజు గౌడ్, మల్లె బోయిన్ పల్లి మాజీ సర్పంచ్ పద్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## చొక్కంపేటలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**రాజాపూర్, నవంబర్ 25(జనంసాక్షి) :** రాజాపూర్ మండల పరిధిలోని చొక్కంపేట గ్రామంలో మంగళవారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సీసీ రోడ్లు, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఏఎంసీ వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్, శ్రీనివాస్ నాయక్, శ్రీకాంత్ రెడ్డి, బచ్చిరెడ్డి పలువురు నాయకులు పాల్గొనడం జరిగింది.

## కృష్ణ మండలంలో 24వేల 356 ఓటర్లు

**కృష్ణ, నవంబర్ 25 (జనం సాక్షి):** కృష్ణ మండలంలో 13 పంచాయితీల్లో 24 వేల356 మంది ఓటర్లు ఉన్నారు. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి. ఐనాపూర్ గ్రామంలో మొత్తం వార్డులు 8, పురుష ఓటర్లు 548, మహిళ ఓటర్లు 571, మొత్తం ఓటర్లు 1119, ఆలంపల్లిలో 8 వార్డులు, పురుష ఓటర్లు 620 మహిళా ఓటర్లు 603 మొత్తం 1223, చేగుంటలో 10 వార్డులు, పురుష ఓటర్లు 983 మహిళా ఓటర్లు 969 మొత్తం 1952, ఖాన్ దొడ్డిలో 8 వార్డులు , పురుష ఓటర్లు 392 మహిళా ఓటర్లు 378 మొత్తం 770 , కున్సి లో 10 వార్డులు, పురుష ఓటర్లు 1333, మహిళా ఓటర్లు 1418 మొత్తం ఓటర్లు 2751(6) కుసుమూర్తిలో 8 వార్డులు పురుష ఓటర్లు 308 మహిళా ఓటర్లు 302 మొత్తం 610, గురుజాల్ లో 8 వార్డులు, పురుష ఓటర్లు 316 మహిళా ఓటర్లు 329 మొత్తం ఓటర్లు 645, తంగిడిగి గ్రామంలో 8 వార్డులు, పురుష ఓటర్లు 729 మహిళా ఓటర్లు 765 మొత్తం 1494, గుడేబల్లూర్ లో 14 వార్డులు, పురుష ఓటర్లు 2827, మహిళా ఓటర్లు 2742 మొత్తం ఓటర్లు 5569, మురహరిదొడ్డిలో 8 వార్డులు పురుష ఓటర్లు 406 ఓటర్లు 413 మొత్తం 819, ముడుమలలో 10 వార్డులు, పురుష ఓటర్లు 1432, మహిళా ఓటర్లు 1458 మొత్తం ఓటర్లు 2890 , కృష్ణ లో 8 వార్డులు పురుష ఓటర్లు 302 మహిళా ఓటర్లు 319 మొత్తం 621 ఓటర్లు, హిందూపురలో 12 వార్డులు, పురుష ఓటర్లు 1956లో మహిళా ఓటర్లు ఉన్నారు.అయితే మొత్తము 13 గ్రామపంచాయతీలకు 120 వార్డులు ఉన్నాయి. పురుష ఓటర్లు 12,152, మహిళా ఓటర్లు 12,204, అయితే మండల వ్యాప్తం గా మొత్తం 24,356 ఓటర్లు ఉన్నారని కృష్ణ ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు.

## మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ

**మల్దకల్ నవంబర్ 25 (జనంసాక్షి)**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తుమ్ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం అమరవాయి గ్రామపంచాయతీ కార్యాల యంలో మహిళలకు మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ నాయ కుడు తూము కృష్ణారెడ్డి కలిసి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది అని, ఆడబిడ్డలకు సారె పంపిణీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను గౌరవి స్తున్నారని అన్నారు. పొదుపు ఆలోచన ద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితులను మార్పు తీసుకువచ్చే వ్యవస్థ మహిళా సంఘాల గ్రూపు వల్ల కలిగిందన్నారు. రాష్ట్ర,దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు కల్పించే మహిళా గ్రూపుల శక్తి అదే మహిళాశక్తి అన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఖిల్లా శాలివాహన మండల అధ్యక్షునిగా మనజీపేట శ్రీనివాసులు

**ఖిల్లా ఘనపురం, నవంబర్ 25 ( జనం సాక్షి ) :** ఖిల్లా ఘనపురం మండల కేంద్రం లోని స్థానిక కుమ్మరి సంఘం నాయకులు వెంకటయ్య నివాసం లో రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంతి రావు గారి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో నూతన మండల కమిటీ ఏర్పాటు సమావేశం నిర్వహిం చడం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో పార్వతపురం, మామిడిమాడా, ఘనపురం మనజీపేట అప్పరెడ్డిపల్లి, శాలివాహన సభ్యులు పాల్గొని మండల కమిటిసభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఇట్టి మండల కమిటీ నూతన కమిటీలో మనజీపేట శ్రీనివాసులను అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షులు



కే భద్రయ్య మరియు కే యాదయ్య ప్రధాన కార్యదర్శి కే రాఘవేందర్ సహాయ కార్యదర్శులు వెంకటయ్య కే నిరంజన్ కె తిరుపతయ్య కోశాధికారి ప్రచార కార్యదర్శిగా కె నరేష్ కే మోహన్ గౌరవ సలహాదారులుగా కే వెంకటయ్య లాను ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అనంతరం సభ్యులను ఉద్దేశించి మండల అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కుమ్మరు ఎదుర్కొంటున్న సమస్యలను, హక్కుల కోసం పోరాటం, కుమ్మర సంఘం పటిష్ఠం చేస్తున్నామని అన్నారు. జిల్లా శాలివాహన సభ్యులు తదితరులు తరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

**ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి**

**శ్రీరంగాపూర్ నవంబర్ 25 జనం సాక్షి.**



ఇందిరమ్మ పాలనలో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే దుకు అన్ని అభివృద్ధి పథకాలు మహిళలకే, మహిళా సాధికారతతో ప్రతి కుటుంబం, గ్రామాలు ప్రగతి పథంలో పయని స్తున్నాయి - వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి 18 సంవత్సరాల వయస్సు నిండిన మహిళలు అందరిని మహిళా సంఘములో చేర్పించండి. వనపర్తి జిల్లాలోని మహిళా సమాఖ్య సభ్యులకు 3.12 కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరు - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిర్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడమే కాకుండా అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మహిళలకే ఇచ్చి మహిళలకు పెద్దపీట వేయడం ద్వారా ఇందిరమ్మ పాలనలో మహిళలు ఆర్థిక సాధికారత సాధిం చడమే కాకుండా వారి కుటుంబాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని వనపర్తి శాసన సభ్యులు అన్నారు. మంగళవారం పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాలకు సంబంధిం చిన ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని పెబ్బేరు మండలం వల్లపు రెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించగా శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి మొదటి సంతకం మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం పై పెట్టడం జరిగింద న్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్, ఆరోగ్యశ్రీ పథకాన్ని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచడం, అర్హులైన ప్రతి కుటుంబానికి తెల్లరేషన్ కార్డు, రేషన్ కార్డులోని సభ్యులు ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతోం దన్నారు. రైతులకు రైతు భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు క్వింటాలుకు 500 బోనస్ వంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల మహిళా సమాఖ్య సభ్యుల ద్వారా ఎంపిక చేసినవి నాణ్యమైన చీరలు ఇందిరా మహి ళా శక్తి చీరగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘంలో చేరడం వల్ల చాలా లాభాలు ఉన్నాయని అందువల్ల ప్రస్తుతం మహిళా సంఘాల్లో లేని వాళ్ళని సైతం సంఘంలో చేర్చుకోవాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులకు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు క్యాంటీన్ లు, పెట్రోల్ బంక్, ఆర్టీసీ బస్సులు, వడ్ల కొనుగోలు కేంద్రాలు వంటి పనులు అప్పజెప్పడం జరుగుతుందని ఇంకా ఏదైనా వ్యాపారం చేయాలని ఆసక్తి ఉంటే తగిన నైపుణ్య శిక్షణ ఇప్పించి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.

మహిళా సంఘాలకు రూ. 3.12 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కు అందజేత ఇంతకు ముందు ఈ సంవత్సరంలోనే వనపర్తి జిల్లాకు 20 కోట్లు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పుడు ఏప్రిల్ 2025 నుండి జూలై 2025 వరకు 3 నెలలకు 3.12 కోట్లు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు. ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల బాలికల వసతి గృహం ప్రారంభోత్సవం చేసిన శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పెబ్బేరు మండలంలో ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో రూ. 3.00 కోట్ల నిధులతో నిర్మించిన వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహాన్ని మంగళవారం వనపర్తి శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ తో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు.విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత లక్ష్యాలు సాధించాలని శాసన సభ్యులు సూచించారు.ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఓ ఉమాదేవి, బి.సి. సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, అడిషనల్ డి ఆర్ డి ఓ సరోజ పెబ్బేరు తహసిల్దార్ మురళి, శ్రీరంగాపూర్ తహసిల్దార్ రాజు, ఎంపీడీఓ వెంకటేష్, మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి సుశీల శ్రీనివాస్ సుల గౌని సురేందర్ గౌడ్ మాజీ సర్పంచ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామన్ గౌడ్ ,శ్రీరంగాపూర్ ఏపీఎం ఏ చంద్రకళ ,జిల్లా మహిళా సమాఖ్య చైర్మన్ స్వరూప, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు శ్రీలత, పద్మమ్మ, అక్కమ్మ, మహిళా సంఘాల సభ్యు లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 30న కోనేరు ప్రారంభం



**మక్తల్, నవంబర్ 25 (జనంసాక్షి)**

మక్తల్ పట్టణంలో ఈనెల 30వ తేదీన అతి పురాతనమైన కోనేరు ప్రారంభోత్సవ పూజా కార్యక్రమం జరగనుంది. దీనికి అయోధ్య సరయు నది, కాశీ గంగానది పవిత్ర జలాలను తీసుకువచ్చి శ్రీ పడమటి ఆంజనేయస్వామి ఆలయ ధర్మకర్త పి.ప్రాణేషాచారికి మంగళవారం స్వామి వారి భక్తులు మక్తల్ పట్టణానికి చెందిన విశ్వహిందూ పరిషత్ జిల్లా గౌరవ సలహా సభ్యులు వి. భీమ్ రెడ్డి కుటుంబ సభ్యులు అందజేశారు. తన 50వ పుట్టినరోజు సందర్భంగా తన సతీమణితో కలిసి అయోధ్య కాశీ క్షేత్రములకు వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల మొదటి ఆహ్వాన పత్రికను అయోధ్య రామయ్య క్షేత్రంలో అందించి అయోధ్య బాల రాముడిని దర్శించుకున్నారు. అనంతరం వారణాసిలోని కాశీ విశ్వనాథుడిని దర్శించుకున్నారు. స్థానిక మక్తల్ పట్టణంలోనే మొట్టమొదటిసారిగా శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం, రాంలీల మైదానం క్షేత్రంలో ఏళ్ల చరిత్ర కలిగిన అతి పురాతనమైన కోనేరును పునరుద్ధించారు. రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి సహకారంతో అతి పురాతనమైన కోనేరును పునరుద్ధరించి చరిత్రలో భక్తులందరికీ అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఈ శుభ సందర్భముగా అయోధ్య క్షేత్రములోని సరయు నది నుండి కాశీ క్షేత్రములోని గంగానది పవిత్ర జలాలను తీసుకువచ్చి ఆలయ ధర్మకర్తకు అందించడం జరిగింది. ఈనెల 30న కోనేరు ప్రారంభోత్సవం జరగనుంది. ఈ సందర్భంగా గంగాజలాలకు ఆలయ ధర్మకర్త ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరయు, గంగానది నుండి జలాలను తీసుకొచ్చిన భక్తుడిని ఈ సందర్భంగా ఆయన సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో భజరంగ దళ్ జిల్లా సహసంయోజక్ పసుపుల భీమేష్, రవీందర్ రెడ్డి, విజయ్, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న డీఎస్‌ఓ



నచ్చినవారికి ఒక రూల్.. నచ్చకపోతే మరో రూల్
కోర్టు ఆదేశాలను సైతం లెక్కచేయని జిల్లా అధికారి
ఒక్కరినే టార్గెట్ చేస్తూ కేసులు నమోదు చేస్తున్న వైనం
బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

వనపర్తి బ్యూరో నవంబర్25 జనంసాక్షి

జిల్లాలో సివిల్ సప్లయ్ అధికారి ఆగడాలు శృతిమించుతున్నాయని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లా సివిల్ సప్లయ్ అధికారి కాశీ విశ్వనాథ్‌పై గతంలో అనేక అవినీతి ఆరోపణలు వచ్చినప్పటికీ రకరకాల కారణాలతో డిఎస్ఓపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. జిల్లాలోని అనేకమంది అవినీతి అధికారులపై బీసీ పొలిటికల్ జెఏసి ఫిర్యాదులు చేస్తే చర్యలు తీసుకున్న కలెక్టర్ డీఎస్ఓపై మాత్రం ఎందుకు ప్రేమ చూపిస్తున్నారో తెలియడం లేదని విస్మయం వ్యక్తం చేశారు. వరి ధాన్యానికి సంబంధించి గతంలో కూడా అనేక నిజాలు వెలుగు చూశాయని, ధాన్యం అట్టడుగులో ఉండడం, బకాయిలు అధికంగా ఉండడం వంటి కారణాలతో సివిల్ సప్లయ్ శాఖ జిల్లాలో పూర్తిగా భ్రష్టుపట్టే పరిస్థితి నెలకొందన్నారు. 2022-23 రబీకి సంబంధించి రూ.436 కోట్ల విలువగల యాక్షన్ ప్యాడి జిల్లాలో ఉందని, అనేకమంది డిడిలు కట్టడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ కేబినెట్ సబ్ కమిటీ ధర నిర్ణయించకపోవడంతో డీడీలు కట్టడం లేదన్నారు.అదేవిధంగా పావని రైస్ మిల్ యజమానితో దాదాపు రూ. కోటి 24 లక్షల విలువగల యాక్షన్ ప్యాడి ఉందనే నెపంతో అతనిపై కేసు పెట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే ఆ వ్యక్తి 62 లక్షల రూపాయలు బ్యాంకులో డిపాజిట్ చేసి చెక్కులు కూడా సివిల్ సప్లయ్ అధికారులకు ఇవ్వడం జరిగిందని, ధర నిర్ణయించిన తర్వాత మిగిలిన అమౌంట్ కూడా కట్టడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తిపై కేసులు పెట్టడానికి కారణం ఏంటో చెప్పాలన్నారు.అధికారుల ఉద్దేశం రికవరీ చేయడమా? లేక రికవరీ చేయకుండా అక్రమ కేసులు పెట్టడమా? అని ప్రశ్నించారు. జిల్లాలో రూ.436 కోట్లు బకాయి ఉన్న వారిపై కేసులు ఎందుకు పెట్టడం లేదో డిఎస్ఓ సమాధానం చెప్పాలన్నారు. టెండర్ ప్యాడిపై ఎలాంటి యాక్షన్ తీసుకోవద్దని హైకోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ కోర్టు ఆదేశాలను సైతం డీఎస్ఓ తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. తనకు అనుకూలంగా ఉండే మిల్లర్లకు ధాన్యం కేటాయిస్తూ జిల్లాలో తన సొంత చట్టాన్ని డిఎస్ఓ కాశీ విశ్వనాథ్ అమలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. నిజాయితీపరుడిగా పేరు తెచ్చుకున్న కలెక్టర్ తక్షణమే డీఎస్ఓ అవినీతిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని, లేదంటే డిఎస్ఓ అవినీతి మరకలు కలెక్టర్లకు కూడా అంటుకునే ప్రమాదం ఉందన్నారు. బీసీ పొలిటికల్ జెఏసి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, శ్రీరంగాపూర్ అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, నాయకులు అస్కని రమేష్, చెలిమిల్ల రామన్ గౌడ్, రమేష్, బీచుపల్లి, వేణుగౌడ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో భూములు లాక్కోవడం తప్ప అభివృద్ధి శూన్యం

- సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ : ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి టౌన్ నవంబర్ 25 (జనం సాక్షి)

కాంగ్రెస్ ప్రభుత్వం లో పేదల భూములు లాక్కునడం తప్ప అభివృద్ధి శూన్యమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంగారెడ్డి, కంది, కొండాపూర్, మండలంకు చెందిన సీఎం ఆర్ ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ సంగారెడ్డి మండలం, సంగారెడ్డి పట్టణం, కంది మండలం, కొండాపూర్ మండలానికి సంబంధించిన రూ. 21లక్షల 33వేల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన మున్సిపాలిటీలో గ్రామాల్లో పైసా అభివృద్ధి జరగలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్భాటాలకి తప్ప అభివృద్ధి చేయడం లేదని కాంగ్రెస్ పార్టీ విమర్శించారు. బీసీలకు



42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఎందుకు బీసీలను మోసం చేశారని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతే స్థానిక సంస్థ ఎన్నికలకు వెళ్లాలి అని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 30న అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- గురు స్వామి సాహితీ రాము

సంగారెడ్డి, నవంబర్ 25(జనం సాక్షి)

ఈ నెల 30 న నారీ కేల మహా పడిపూజ నిర్వహిస్తున్నట్లు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి సాహితీ రాము పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి ఓడిఎఫ్ కాలనీలో సాహితి రాము గురు స్వామి గృహం వద్ద 18వ మహా పడిపూజ, నారికేళ పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గురు స్వామి సాహితీ రాము తెలిపారు. నారి కేల పూజకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను ఆహ్వానించడం జరిగిందని ఆయన తెలిపారు. ఆదివారం నాడు అత్యంత భారీ ఎత్తుగా అయ్యప్ప మహా పడి పూజ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గురు స్వాములు, శ్రీశైలం గౌడ్, పరమేశ్వర్ గౌడ్, విశ్వనాథ్ రావు, సత్యనారాయణ, శివరాజు పాటిల్, చింత గోపాల్, చింత సాయినాథ్, బరాడి శివ, జయరాములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

చిన్న శంకరంపేట్ నవంబర్ 25(జనం సాక్షి)

మండలంలోని మిర్జాపల్లి గ్రామం లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపకం, గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోతరాజు జనార్దన్, మాజీ ఎంపీటీసీ అరుణ ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ సంఘని సంజీవులు ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భాస్కర్ గౌడ్, ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,ద్వాక్రా గ్రూప్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అలుగు, తూము ధ్వంసంపై ఫిర్యాదు



రాజాపూర్, (కౌకుంట్ల)నవంబర్ 25(జనంసాక్షి) : దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండలం రేకులంపల్లి గ్రామ చెరువు అలుగు, తూము ధ్వంసం చేశారని స్థానిక తహశీల్దార్‌కు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు ఫిర్యాదు చేయడంతో మంగళవారం అలుగును ఇరిగేషన్ అధికారులు ఇసుక సంచులతో కట్టను వేసి నీటి లీకేజీ ని ఆపివేశారని మత్స్య సంఘం సభ్యులు తెలిపారు.

## గుంతలతో ఘోరమైన రోడ్లు

- కాలనీ సమస్యలు పరిష్కరించండి - బైరెడ్డి మధుసూదన్ రెడ్డి

గద్వాల టౌన్ నవంబర్ 25 (జనంసాక్షి)



జిల్లా కేంద్రంలోని దౌదర్పల్లి 7వ వార్డు పరిధిలోని పిల్లిగుండ్ల కాలనీలో గుంతలతో ఘోరమైన రోడ్లు ఏర్పడ్డాయని సమస్యలను పరిష్కరించండి అని బైరెడ్డి మధుసూదన్ రెడ్డి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ జానకిరామ్ ను కలసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లిగుండ్ల కాలనీలో పేద ప్రజలకు 2005 సంవత్సరంలో ఇండ్లు నిర్మించుకోవడానికి పట్టాలు ఇచ్చారని 20 సంవత్సరాలు దాటిన కాలనీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. కాలనీలో ప్రజలు గద్వాల పట్టణానికి వెళ్లి రావడానికి గుంతలమయంతో ఉన్న ఘోరమైన రోడ్లలో తప్పని తిప్పలతో వెళ్ళొస్తున్నారని ఎన్నోసార్లు ప్రమాదాలకు కూడా గురి అయ్యారని అన్నారు. గర్భిణీలు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్స్ తీసుకు వెళ్లడానికి కూడా రోడ్డు సౌకర్యం లేక చాలా ఇబ్బందికి గురవుతున్నారని అన్నారు. మిషన్ భగీరథ కనెక్షన్లు 300 నివాసాలు ఉండగా 150 ఇండ్లకు మిషన్ భగీరథ కనెక్షన్ ఇచ్చి వదిలేశారని మిగిలిన నివాసాలకు మిషన్ భగీ రథ కనెక్షన్స్ ఇవ్వగలరని మిషన్ భగీరథ తాగునీరు కాలనీలో అందరికీ అందేలా చూడాలని అన్నారు.ఇంటి స్థలాలు ఉండి ఇల్లు నిర్మించుకోలేక చాలామంది నిరుపేదలు గుడారాలు వేసుకొని బతుకుతున్నారని అలాంటి వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని,ఇంటి స్థలము లేక కిరాయి ఇండ్లలో ఉండే వారిని గుర్తించి డబల్ బెడ్ రూమ్‌కు నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని కోరారు.

## పోయిన మొబైల్‌ను సిఈఐఆర్ ద్వారా రికవరీ బాధితునికి అందజేత

శ్రీరంగాపూర్ నవంబర్ 25 జనం సాక్షి




పామాపురం గ్రామానికి చెందిన సల్వా రెడ్డికి చెందిన మొబైల్ ఫోన్ 13 తేదీ నవంబర్ రోజున ఫోను పోయినది. ఫోనును సిఈఐఆర్ కోర్టులో ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోగా అట్టి ఫోన్ను 25 నవంబర్ 2025 రోజున శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్ పిఎస్ లెవెల్ సిఈ ఐఆర్ ఎస్ వాసుదేవుడు బాధితునికి ఫోన్ అందజేశారు. ఈ ఫోను అందుకున్న బాధితులు ఏఎస్ఐ మునిస్వామి మరియు కానిస్టేబుల్ వాసుదేవుడుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


కొండాపూర్ నవంబర్ 25 (జనం సాక్షి)

నియోజకవర్గ ఎమ్మెల్యే చింత ప్రభాకర్, చొరవతో వచ్చిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మండల పరిధిలోని తొగర్ పల్లి గ్రామానికి చెందిన బోడ్డ క్రాంతి, కుమ్మరి గొల్ల మధు, సంతోష, లబ్ధిదారులకు చింత ప్రభాకర్ చేతుల మీదుగా మండల అధ్యక్షులు మ్యకం విట్టల్ తొగర్ పల్లి గ్రామ అధ్యక్షుడు రవి సమక్షంలో బాధితులకు మొత్తం 58000, వేల రూపాయలచెక్కుల పంపిణీ చేశారు. కొత్త కాపు శ్రీధర్ రెడ్డి, జగదీశ్వర్, ప్రేమానందం తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారత దిశగా ముందుకు

- మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు



**చిన్నశంకరంపేట నవంబర్ 25 (జనం సాక్షి)**
చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, అదనపు కలెక్టర్ నగేష్ తో హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ చిన్న శంకరంపేట మండలంలోని కోరిపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు.

రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగాఇందుకుగాను మంగళవారం ఒకేరోజు రాష్ట్రవ్యాప్తంగావడ్డీ లేని రుణాలను మూడో విడత అందించేందుకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు వడ్డీ లేని రుణాలను ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించింది. జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ మహిళా సంఘాల కు పాఠశాల విద్యార్థుల ప్రతి జిల్లా కే ప్రాంతాలలో మహిళా శక్తి విలాంగులల కోసం నిర్మాణం వంటి కార్యక్రమ చేపడుతున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

- ఆర్ఎస్ పార్టీ మెదక్ అసెంబ్లీ ఇంచార్జ్ కంటా రెడ్డి తిరుపతి రెడ్డి

**చిన్న శంకరంపేట్ నవంబర్ 25(జనం సాక్షి)**
టీ మందాపూర్ తాండ గ్రామానికి చెందిన మూడవత్ కోమిని అకస్మాత్తుగా మరణించడం జరిగింది. ఇట్టి విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టి మెదక్ అసెంబ్లీ ఇంచార్జ్ కంఠరెడ్డి తిరుపతిరెడ్డి రూ.5000- ఆర్థిక సహాయాన్ని అందించారు. మాజీ సర్పంచ్ గుగులోత్ శారదా సుధాకర్, మూడవత్ రాంసింగ్, నేనావత్ బద్రీయ, గుగులోత్ మోహన్, లకావత్ మోహన్, లకావత్ రవి, మూడవత్ మదన్,కేతావత్ శ్రీను, లకావత్ శ్రీను, నేనావత్ కిషన్, మూడవత్ రాజు, మూడవత్ రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కవైపు వృధ మరొక వృథా..!

**నీటి సమస్యపై అవగాహన లేని మున్సిపల్ కమిషనర్**



**జిన్నారం నవంబర్,25 (జనం సాక్షి)**
సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ పరిధిలో ఒక విచిత్రమైన సమస్య నెలకొంది. జిన్నారం గ్రామంలో నీటి కొరత అధిగమించడంలో పూర్తిగా విఫలమైంది. జిన్నారం మున్సిపల్ పరిధిలోని జిన్నారం గ్రామంలో ఒకవైపు నీటి సమస్య తీవ్రంగా ఉంటే మరోవైపు వాటర్ ట్యాంక్ నుంచి విపరీతమైన నీరు వృధా పోతూ వదిన దీనిపైన అధికారులకు పలుమార్లు జిన్నారం గ్రామపౌరులు విజ్ఞప్తి చేసిన సమస్య నివారణ చేయకుండా కాలయాపన చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. నీరుని ప్రజలకు ఎలా సరఫరా చేయాలన్న విషయంపై అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు మండిపడ్డారు. జిన్నారం గ్రామంలో సుభాష్ చంద్రబోస్ వద్ద ఉన్న వాటర్ ట్యాంక్ నుండి రోజులో కనీసం 10 గంటలు వాటర్ ట్యాంక్ ఓవర్ ఫ్లో అవుతూ నీరు వృధాగానే పోతుందని దీనిపైన చర్యలు తీసుకోకుండా సమస్యను మరింత జటిలం చేస్తూ నీటి సమస్యను తీర్చలేకపోతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తు న్నారు. ఇప్పటికైనా కమిషనర్ స్పందించి నిటి పైన చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## సోషల్ మీడియా ద్వారా సేకరించి బాధితులకు అండగా

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 25 :** చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన శెట్టె అయ్యల్లం కుటుంబం గ్యాస్ సిలిండర్ పేలి తీవ్ర గాయలై గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆ కుటుంబం దిక్కుతోచని ప్రాణాపాయ స్థితిలో గాంధీ ఆసుపత్రిలో బిక్కుబిక్కుమంటూ చికిత్స పొందుతుండడంతో ఈ విషయాన్ని మద్దూరు మండలం మర్మాముల గ్రామానికి చెందిన పెద్దవుట్ల సాయికుమార్ రెడ్డి (ఎస్ కేఆర్) వాట్స్ యాప్ సోషల్ మీడియా ద్వారా ఫోన్ పే కు వచ్చిన డబ్బులను యువజన సంఘం నాయకుడు కదారి నవీన్ చేతుల మీదుగా ఆసుపత్రిలో బాధితులను పరామర్శించి సేకరించిన రూ. 14,174 వేలను అందజేశారు.



## ఆలయ పునర్నిర్మాణ, విగ్రహ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే



**సదాశివపేట నవంబర్ 25(జనం సాక్షి)**
పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీ శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణ, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకు న్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఇంద్ర మోహన్ గౌడ్, ఆకుల శివ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతా సాయినాథ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి,మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు కోదూరు అంజయ్య,నాయకులు నాగుల విజయ్, బరాడి శివ,కొత్తగొల్ల సోము, సత్యనారాయణ,సుదర్శన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.

## పత్తికూలీలతో ట్రైని కలెక్టర్ సంభాషణ

**అపరిచితులు, తీవ్రమైన చలి దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని సూచన**



**న్యాల్ కల్, నవంబర్ 25, (జనం సాక్షి) :**
పత్తి పంటను సాగు చేసేందుకు ఎకరానికి ఎంత మేరకు ఖర్చు చేశారు. పంట చేతికి వచ్చేంతవరకు ఎంతకాలం సమయం పట్టనుంది. ఎకరానికి ఎంత దిగుబడి రానుంది. సాగు ఖర్చులు పోగా ఎంత ఆదాయం సమకూరనుంది అంటూ.. న్యాల్ కల్ లోని ఓ రైతు పొలంలో సాగు చేసిన పత్తి పంటను ట్రైనీ కలెక్టర్ ప్రతిభా శేఖర్ రైతులు, పలువురి రైతు కూలీలతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ట్రైనీ కలెక్టర్‌గా మూడు వారాల పాటు మండలంలో క్షేత్రస్థాయిలో పరిశీలించనున్న నేపథ్యంలో మంగళవారం న్యాల్ కల్ లోని ఓ రైతు సాగు చేసిన పత్తి పంటను, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిం చారు. ఏ ప్రాంతం నుండి వచ్చారని, రాత్రి వేళల్లో ఎక్కడ బస చేస్తున్నారని, భద్రత ఎలా ఉందని, ఎన్ని రోజుల పాటు ఇక్కడే ఉంటారని, తీవ్రమైన చలి దృష్ట్యా జాగ్రత్తలు తీసుకోవాలని, ఏమాత్రం ఆరోగ్య సమస్యలు నెలకొన్న వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్సలు చేసుకోవాలని, గుర్తు తెలియని వ్యక్తులు విఘాతం కలిగిస్తే తక్షణమే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కూలీలకు సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్న పలు సౌకర్యాలను పరిశీలిం చారు. ఆసుపత్రికి ఇలాంటి రోగులు వస్తున్నారని, వారికి ఎలాంటి చికిత్సలు చేస్తున్నారని వివరాల ను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు, స్థానిక వైద్యాధి కారిణి డాక్టర్ వైశాలి, ఏఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## కలహాలతో .. పాఠశాల సమీపంలో

**పాపన్నపేట, నవంబర్ 25 (జనంసాక్షి) :**



మనస్తాపంతో ఓ యువకుడు మృతిచెందిన విషాదకర సంఘటన మెదక్ జిల్లా కొత్తపల్లి గ్రామంలో మంగళవారం వెలుగు చూసింది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు .. గ్రామానికి చెందిన గడ్డమీది ఉమామహేశ్వర్ (23) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి భార్య దీపికతో గత కొన్ని రోజులుగా కుటుంబ సంసార విషయంలో కలహాలు జరుగుతున్నాయి. సోమవారం మధ్యాహ్నం సమయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. అనంతరం ఇంట్లో నుండి మనస్తాపంతో బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు చుట్టూ పక్కల వెతికారు. మంగళవారం ఉదయం గ్రామంలోని ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని కనిపించాడు. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడి తండ్రి వెంకటేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

## హుస్నాబాద్ మండలంలో బీసీలకు మూడు స్థానాలేనా ? : బిఎస్పి

**హుస్నాబాద్ నవంబర్ 25 జనం సాక్షి :**
హుస్నాబాద్ మండలంలో సర్పంచుల రిజర్వేషన్లకు సంబంధించి 17 స్థానాలు ఉంటే కేవలం 3 స్థానాలు ఇవ్వడం ఏమిటని బిఎస్పి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మంగళవారం ప్రశ్నించారు. దీనికి పొన్నం ప్రభాకర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల జనాభా దామాషా ప్రకారం 57% రిజర్వేషన్లు ఇవ్వాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ఏంటి అని ఆయన డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్ళండి



**సంగారెడ్డి టౌన్ నవంబర్ 25 (జనం సాక్షి)**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఓట్లు అడగండి అని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. మంగళవారం వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో సంగారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం టీజీ ఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గంలో నాలుగు మండలాలు 84 గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవాలని సీఎం రేవంత్ రెడ్డి ని కలిపించి గ్రామాలకు నిధులు ఇప్పిస్తా అని అన్నారు. మనం అధికారం లో లేనప్పుడు, కష్ట కాలంలో ఎవరైతే కాంగ్రెస్ కండువా కప్పుకుని తిరిగారో, డబ్బులు లేకున్నా వారినే సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టండి.. గెలిపించుకుని రండి ప్రభుత్వం వచ్చిన తర్వాత పార్టీ లోకి వచ్చిన వారిని సర్పంచ్ అభ్యర్థిగా ఎంపిక చేయకండి

ఎస్సీ, బిసీ, ఎస్టీ రిజర్వేషన్ లు ఉన్న గ్రామాల్లో డబ్బులు లేని నిజమైన కార్యకర్తలు ఉంటే వారినే ఎంపిక చేయండి. ఆ గ్రామంలో ఉన్న కార్యకర్తలు, నాయకులు ఆర్థికంగా వారికి

**గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచి రండి సీఎంను కల్పిస్తా**
**84 గ్రామపంచాయతీలు కాంగ్రెస్ పార్టీ గెలవాలి**
**పార్టీ కోసం పనిచేసే నాయకులకే సర్పంచ్ అభ్యర్థి**
**నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం**
**టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీ ఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**

సహకరించి గెలిపించండి. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ,మల్లిఖార్జున ఖర్గే నాయకత్వం లో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు, మహిళలకు ఉచిత బస్సు, ఐదువందల కే గ్యాస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రెండు లక్షల రుణ మాఫీ, వరికి రూ.500 బోనస్, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాలు చెప్పి ప్రజలను ఓట్లు అడగండి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఓటమి కి ప్రయత్నం చేసే కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఎంతటివారైనా వాళ్ళను నేను క్షమించను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు టీజిఐఐసి కార్పొరేషన్ చైర్ పర్సన్ నిర్మల సహకారం తో సంగారెడ్డి నియోజకవర్గం లో పరిశ్రమల స్థాపనకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. పరిశ్రమల స్థాపన కోసం రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తేనే భూములు తీసుకుంటున్నాం పరిశ్రమలు ప్రారంభమైతే ఈ ప్రాంత యువతకు ఉపాధి, ఉద్యోగాలు దొరుకుతాయి టీజిఐఐసి చైర్ పర్సన్ గా నిర్మల సంగారెడ్డి , పఠాన్ చెరు నియోజకవర్గాల్లో పరిశ్రమల స్థాపన కోసం పనులన్నీ దగ్గరుండి పర్యవేక్షిస్తుంది ?

సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు మళ్ళీ చెబుతున్నా. రానున్న మూడేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే గా నిర్మలనే పోటీ చేస్తది రాహుల్ గాంధీ, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ లు ముగ్గురు కలిసి చెప్పినా నిర్మల నే కాంగ్రెస్ క్యాండిడేట్ గా ఉంటది.నేను పోటీ చేస్తానని అనుకోకండి నిర్మల నే అనుసరించండి. ఉమ్మడి రాష్ట్రం లో కాంగ్రెస్ గవర్నమెంట్ లో నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు సీఎం రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ముగ్గురు ముఖ్యమంత్రుల సహకారం తో ఒక ఐఐటి, సంగారెడ్డి- పఠాన్ చేరు ఫోర్ వే రోడ్ లైన్ , ఆకోలా నాందేడ్ రోడ్, సంగారెడ్డి కి మంజీరా నీళ్ళు, అగ్రికల్చర్ యూనివర్సిటీ తో పాటు ఎన్నో మౌలిక వసతుల కోసం అభివృద్ధి కార్యక్ర మాలు చేసిన చరిత్ర మనది మొన్న ఎన్నికల్లో నన్ను ఓడగొట్టినా, సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి నిధులు తీసుకు వస్తూనే ఉన్నా .. సంగారెడ్డి నియోజకవర్గ గ్రామ పంచాయతీల ఎన్నికల కమిటీ సభ్యులుగా చేర్యాల ఆంజనేయులు, నిర్మల, తోపాజి అనంత్ కిషన్, రామ్ రెడ్డి, తోగర్పల్లి ప్రభు, చిద్రుప్ప రఘు గౌడ్ లు ఉంటారు కాంగ్రెస్ పార్టీ నాలుగు మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్.వి.ఎం హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**- వైద్య శిబిరాన్ని ప్రారంభించిన లయన్స్ గవర్నర్ లయన్ అమర్ నాథ్ రావు**

**తూప్రాన్, నవంబర్ 25 (జనం సాక్షి):**
తూప్రాన్ పట్టణంలో అర్.వి.ఎం హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. ఆశాజ్యోతి దయగ్నాస్టిక్ సెంటర్ ఆవరణలో లయన్ మల్లేష్ గౌడ్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని లయన్స్ గవర్నర్ లయన్ అమర్ నాథ్ రావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలను అందించడం ఒక మహోన్నత సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. సమాజంలోని ఆర్థికంగా వెనుకబడినవారికి నాణ్యమైన వైద్యం అందేలా లయన్స్ క్లబ్ చేపట్టే ప్రయత్నాలు ప్రశంసనీయం అని అభినందించారు. శిబిరంలో కార్డియాలజీ, ఆర్థోపెడిక్, న్యూరాలజీ, జనరల్ మెడిసిన్‌తో పాటు పలు విభాగాలకు చెందిన నిపుణ వైద్యులు పాల్గొని ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులను కూడా నిర్వాహకులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో తూప్రాన్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ పి.




మల్లేష్ గౌడ్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ లయన్ డా. ఎల్. శ్రీనివాస్ రెడ్డి, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ లయన్ మర్రి ప్రవీణ్ కుమార్, రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్త, రీజినల్ కో ఆర్డినేటర్ లయన్ శ్రీనివాస్ గుప్త, తూప్రాన్ లయన్స్ క్లబ్ సెక్రటరీ సీనియర్ జర్నలిస్ట్ లయన్ డా. జానకిరామ్ సిఆర్, ట్రెజరర్ లయన్ నీల ప్రవీణ్ కుమార్ గుప్త, లయన్ డా. ప్రదీప్ సింహ, లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజ్, లయన్ పల్లెర్ల బాలేష్ గుప్త, లయన్ డా. అప్సర్ భాయ్, లయన్ కుమ్మరి రమేష్, లయన్ చకిలం సంతోష్ గుప్త, లయన్ బి. రవి, లయన్ బొడ్డు విజయ భాస్కర్ పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు కల్పించడంలో మోసం

**కామారెడ్డి బిసి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మోసం**
**స్థానిక సంస్థల ఎలక్షన్‌లో తగిన గుణపాఠం చెబుతాం**
**కల్వకుర్తి మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు ఎముకజంగయ్య**

**కల్వకుర్తి నవంబర్ 25(జనం సాక్షి)**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని ప్రభుత్వం మోసం చేసిందని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య అన్నారు. తీరా కొండ నాలుకకు మందేసి ఉన్న నాలుకను ఊడగొట్టిన చందంగా బీసీ రిజర్వేషన్ల పరిస్థితి ఉందని అన్నారు. కల్వకుర్తిలో మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీలు ఇచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను నిట్టనిల వున మోసం చేశాయని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య



దయ్యబట్టారు. బీసీల పట్ల ప్రభుత్వాలు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని, ఇందుకు నిదర్శణం బీసీ నాయకత్వం ప్రభుత్వా లు ఇచ్చిన పదువులు తీసుకొని కాలయాపన చేస్తూ, బీసీలను మోసం చేస్తున్నాయని ఎముక జంగయ్య ధ్వజమెత్తారు. ఇలాగే ఉంటే భవిష్యత్లో బీసీల బ్రతుకు అంధకారమైవుతోందని, ఈ విష యాన్ని మేధావులు గుర్తించాలన్నారు.



## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**కృష్ణ, నవంబర్ 25 (జనం సాక్షి):** మండల మురహరిదొడ్డిలో గ్రామంలో ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో సమాఖ్య మహిళా సంఘాల సభ్యులకు, ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు రాకేష్, పంచాయతీ కార్యదర్శి రాజు, మహిళా సంఘం అధ్యక్షురాలు పార్వతీ, శంకరమ్మ, మహాదేవ్, జంబయ్య, తదితరులు పాల్గొన్నారు. మహిళలు పాల్గొన్నారు.

## వరి పంట అవశేషాలను రైతులు కాల్చవద్దు

**- మండల వ్యవసాయ అధికారి మురళీధర్ జి**

**భూత్పూర్ నవంబర్ 25 (జనం సాక్షి):**



మండలంలోని వివిధ గ్రామాల రైతులు వరి పంట అవశేషాలను (వరి కొయ్యలను ) కాల్చ వద్దని మండల వ్యవసాయ అధికారి మురళీధర్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, సింగిల్ సూపర్ పాస్పోర్టు, ఉపయోగించి డి కంపోజ్ చేయాలని వాటి ద్వారా పర్యావరణాన్ని కాపాడుతుం దని అంతేకాకుండా భవిష్యత్తు పంటల దిగుబడిని పెంచుతుందని అన్నారు. ఎస్ఎస్పి ఎకరానికి 50 కిలోల ఎస్ఎస్పి 10 నుండి 10 కిలోల యూరియా వరికోయాల అవశేషాలపై చల్లాలని తెలిపారు. నీటి తడి ద్వారా డికంపోజింగ్ వేగవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా రోటవేటర్ వరి అవశేషాలను మట్టిలో కలియ దున్ని పోషకాలను విడుదల చేయాలని తెలిపారు. వీటికి డీకంపోజింగ్ సమయం 20 నుండి 30 రోజుల్లో అవశేషాలు పూర్తిగా కుళ్ళిపోతాయని తెలిపారు. సింగిల్ సూపర్ పాస్పోర్ట్ ద్వారా ఉపయోగాలు పోషకాలు అందుబాటులోకి రావడం మట్టి నాణ్యత పెరగటం ఖర్చు తగ్గటం పర్యావరణానికి మేలు జరుగుతుందని కావున రైతులు పంట అవశేషాల దహనాన్ని తగ్గించాలని కోరారు. అదేవిధంగా వాటి ద్వారా వాయు కాలుష్యం తగ్గుతుందని ఆయన అన్నారు.

# రాజ్యాంగ దినోత్సవ సదస్సుకు సిద్ధమైన జేఏసీ

**హుస్నాబాద్, నవంబర్ 25 జనం సాక్షి :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 11 గంటలకు పట్టణంలోని మల్లెచెట్టు చౌరస్తా సమీపంలోని రాజ రాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో సదస్సు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు నల్సార్ లా యూనివర్సిటీ, హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెసర్ డా. వాగీషన్ గారు ముఖ్య వక్తగా హాజరుకానున్నారు. రాజ్యాంగ విలువలు, పౌర హక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణపై ప్రత్యేకంగా ప్రసంగించనున్నట్లు జేఏసీ నేతలు తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న కళాశాల విద్యార్థులు, యువత, మహిళలు, కార్మికులు, కర్షకులు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు తప్పనిసరిగా పాల్గొనాలని జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ పిలుపునిచ్చారు. సదస్సు ఏర్పాట్లలో భాగంగా హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో బ్యానర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. జేఏసీ కోఆర్డినేటర్ ద్యాగల సారయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి చెప్యాల ప్రకాశ్, జేఏసీ నాయకులు ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, ఓయూ జేఏసీ వైస్ చైర్మన్ గంపల శ్రీనివాస్, జేఏసీ నాయకులు వేముల జగదీశ్, నాంపల్లి సమ్మయ్య, కోడూరి శ్రీదేవి, బీసీ ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు మార్క అనిల్ గౌడ్, గౌడ సంఘం జిల్లా నాయకులు బుర్ర పరుశురాం తదితరులు పాల్గొన్నారు.





# పల్లకిలో కుమ్మరి వీధికి స్వామివారి ఊరేగింపు

**మల్దకల్ నవంబర్ 25 (జనంసాక్షి)**

ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలను మంగళవారం మంత్రాలయం పీఠా ధిపతులు శ్రీ శు బుధేంద్ర తీర్థ స్వామీజీ హాజరైకుమ్మరి వీధికి స్వామివారి పల్లకిలో ఊరేగించారు. దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్యచంద్రారెడ్డి, అర్చకులు రమేష్ చారి, మధుసూదనా చార్యులు పాల్గొనగా, ఈ కార్యక్రమంలో శేషదాసుల వంశిస్తులైన ధీరేంద్రదాస్, శశాంక దాస్, అరవింద్ రావు, చంద్రశేఖర రావు, బాబురావు, అనిల్, వాల్మీకి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

**మల్దకల్ నవంబర్25 (జనంసాక్షి)**



మండల పరిధిలోని మద్దెలబండ గ్రామానికి చెందిన బోయ మందుల హనుమన్న(31) ఈనెల 24వ తేదీన ఇంట్లోనే అనుమానాస్పదంగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు తమ్ముడు మందుల బోయ లక్ష్మన్న ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.కూలి పనులకు పోయి తిరిగి రాత్రి 9 గంటలసమయంలో ఇంటికి రాగా మృతుడు బోయ హనుమన్నతో పాటు తమ్ముడు లక్ష్మన్నకలిసి మంచం పైన పడుకొని అనుమానాస్పదంగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు చెప్పారు. మంగళవారం గద్వాల ఏరియా హాస్పిటల్ లో పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## నేషనల్స్‌కి ఎంపికైన జడ్చర్ల ఉపాధ్యాయులు

**జడ్చర్ల, నవంబర్ 25 (జనంసాక్షి):**

అఖిల భారత సివిల్ సర్వీసెస్, తెలంగాణా సచివాలయ ఉద్యోగ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈనెల 6,7 తేదీలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కల్చరల్ పోటీల్లో ప్రతిభను ప్రదర్శించిన జడ్చర్ల ఉపాధ్యాయులు నేషనల్స్‌కి ఎంపికయ్యారు. ఈ మేరకు పోటీల ఫలితాలను మంగళవారం సచివాలయ ఉద్యోగుల సంఘం వెలువరించింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసమే నిర్వహించిన ఈ పోటీల్లో రాష్ట్రం నలు మూలల నుండి ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. శాస్త్రీయ సంగీతం, జానపద సంగీతం, వాయిద్య సంగీతం, గాత్ర సంగీతం, లఘు నాటికల విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించగా జడ్చర్లకు చెందిన ఉపాధ్యాయ బృందం లఘునాటిక విభాగంలో పాల్గొన్నారు. ఇందులో ఎంపికైన వారు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారు. జడ్చర్లకు చెందిన ఉపాధ్యా యులు లఘునాటిక విభాగంలో భువన విజయం నాటిక ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో శ్రీకృష్ణదేవరాయలుగా చక్రవర్తుల వేంకట రమణా చార్యులు, అల్లసాని పెద్దనగా పూదత్తు కృష్ణమోహన్, నంది తిమ్మనగా మల్యాచి రాఘ వేంద్రాచారి, ధూర్జటి గా రత్నశేఖర్ కల్వొజు, తెనాలి రామకృష్ణుడుగా భాస్కర్ యలకంటి, రామరాజ భూషణుడు (భట్టు మూర్తి)గా గుంత శ్రీనివాసులు, పింగళి సూరనగా రాసమల్ల నర్సిములు, అయ్యల రాజు రామభద్రుడుగా బందారపు నిమ్మయ్యగౌడ్, మాదయగారి మల్లనగా దార్ల రాఘవేంద్రా చార్యులు, నరసకవిగా నరేష్ గౌడ్ సురగొని, కవి శిఖామణిగా అలకుంట అనంత రాములు పాల్గొన్నారు.



# డిసీసీ అధ్యక్షుడిని ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే

**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 25(జనం సాక్షి)**

మహబూబ్‌నగర్ నగరం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన సంజీవ్ ముదిరాజ్ స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారంలో సమిష్టిగా పని చేయాలని ఆకాంక్షించారు. కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన సంజీవ్ ముదిరాజ్ గారు పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బెక్కెరి మధుసూదన్ రెడ్డి, సీజే బెనహర్, ప్రవీణ్ కుమార్, రఘుపతి రెడ్డి, రియాజ్, తాహెర్, బండిమల్లేష మల్లేష్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైస్ మిల్ దొంగతనం కేసు వేగంగా చేధించిన పోలీసులు




వైర్లు, మోటార్లు, బ్యాటరీలు, ఎర్తింగ్ ప్లేట్లు తదితర విలువైన సామాగ్రిని రూ.25,000/- విలువ ఉన్న వస్తువులను దొంగిలించినట్లు ఫిర్యాదు నమోదైంది. రామాయంపేట ఎస్ఐ బాలరాజు దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి ఆధారాలను సేకరించారు. 24.11.2025 సాయంత్రం 1800 గంటలకు రామాయంపేట%-%దొంగల ధర్మారం ఎక్స్ రోడ్డుపై వాహన తనిఖీల సమయంలో ఎం హెచ్ 05 ఎఫ్ జె 8823 గూడ్స్ వాహనంలో అనుమానాస్పదంగా ప్రయాణి స్తున్న 6 మందిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు రామాయంపేట కేసు సహా చేగుంట, మెదక్, తూప్రాన్, మనోహరాబాద్, శివంపేట, గౌరారం ప్రాంతాల్లో మొత్తం 8 దొంగతనాలకు పాల్పడ్డట్లు ఒప్పుకున్నారు. దొంగిలించిన వస్తువులను మెద్చల్‌లోని ఒక స్క్రాప్ షాప్‌కు విక్రయించినట్లు తెలిపారు. పరారీలో ఉన్న మరో 3 గురు నిందితుల కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయని అన్నారు. స్వాధీనం చేసిన వస్తువులు, ఎం ఎచ్ 05 ఎఫ్ జె 8823 గూడ్స్ వాహనం,కట్టింగ్ మెషీన్లు, రంచీలు, ఇనుము రాడ్లు, స్క్రూ డ్రైవర్లు,సుమారు 2 కిలోల కాపర్ వైర్లు,రూ.610/- నగదు,6 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసిన మొత్తం వస్తువుల విలువ : సుమారు రూ.10,00,000/- ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసును వేగంగా చేధించినందుకు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, రామాయంపేట సీఐ ఏ. వెంకట రాజా గౌడ్, ఎస్ఐ, బాలరాజు, కానిస్టేబుల్లను నాగభుషణం, బాస్వర్షను జిల్లా ఎస్పీ అభినందించారు.



# మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**వీపనగండ్ల నవంబర్ 26 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల వల్లభాపురం గ్రామంలో మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కానుకగా మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కానుకగా ప్రతి మహిళకు చీరల పంపిణీ చెయ్యడం మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అలాగే ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధివైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు గ్రామాలను అభివృద్ధి చేసే వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సిసిలు గ్రామ అధ్యక్షురాలు మహిళలు గ్రామ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల అభివృద్ధికి అధికారమే ఆయుధం

**- బ్లూ ఇండియా పార్టీ జాతీయ అధ్యక్షుడు బొంగు ప్రసాద్ గౌడ్**

**జడ్చర్ల, నవంబర్ 25 (జనంసాక్షి):**



బహుజనుల అభివృద్ధికి రాజ్యాధికారమే ఆయుధమని బ్లూ ఇండియా పార్టీ జాతీయ అధ్యక్షుడు బొంగు ప్రసాద్ గౌడ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు బీసీ వర్గాలను తీవ్రంగా నష్ట పరుస్తున్నాయని ఆరోపించారు. మంగళవారం జడ్చర్ల ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రెస్ మీట్‌లో పార్టీ జాతీయ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు అదే వర్గానికి అన్యాయం చేస్తోందని తీవ్రస్థాయిలో విమర్శించారు. బీసీలకు కేటాయించిన 9,000 కోట్ల నిధుల వినియోగం లేదని, నియామకాల్లో ఒకే కులానికి ప్రాధాన్యం ఇచ్చి సామాజిక న్యాయాన్ని దెబ్బతీస్తున్నారని ఆయన ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయకుండా పాత విధానంతోనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవడం బీసీ జనాభా ఆశలు, హక్కులను అవమానించినట్లేనని పార్టీ నేతలు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలను వాయిదా వేసుకోవాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ల హామీ కాంగ్రెస్ మరిచిపోయిందని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటే పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి, రాజ్యాంగ సవరణ చేసి, 9వ షెడ్యూల్‌లో చేర్చడం తప్పనిసరి అని, ప్రభుత్వం మాత్రం బలం లేని జీఓలు, ప్రకటనలతో బీసీలను మభ్యపెడుతోందని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మూడు పార్టీలూ చరిత్రాత్మకంగా బీసీ రిజర్వేషన్ల విషయంలో విఫలమయ్యాయని, బ్లూ ఇండియా పార్టీ, 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలని డిమాండ్ చేసింది. ఇందుకోసం ఢిల్లీ వెళ్లి ఇండియా కూటమి నేతలతో కలిసి బిల్లు ప్రవేశపెట్టాలని, ఆ తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని స్పష్టం చేసింది. లేదంటే బీసీలపై చేసిన ద్రోహానికి కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించింది. 1955 కలేల్కర్ కమిషన్, 1980 మండల్ కమిషన్ నివేదికలను కాంగ్రెస్ అణచివేసిందని, 1990లో మండల్ అమలుకు రాజీవ్ గాంధీ పార్లమెంట్‌లోనే తీవ్రంగా వ్యతిరేకించారని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం కూడా కులగణన చేయకపోవడం, ఒక్క బిల్లు కూడా తేలేకపోవడం బీసీలపై వారి వైఖరిని చూపిస్తోందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ 10 ఏళ్లపాటు అధికారంలో ఉన్నప్పటికీ వాగ్దానాలతో మోసం తప్ప ఏం చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధికార ప్రతినిధి షాగంటి రవితేజ గౌడ్ అధ్యక్షత వహించగా, జాతీయ ప్రధాన కార్యదర్శి కమ్మట భూపాల్, రచయిత పాపని నాగరాజు, పార్టీ ప్రతినిధులు మధు భూంపల్లి, రాకేష్ నాయక్, విటల్ రాథోడ్, అఫ్రోజ్ ఖాన్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌హెచ్‌జిలకు ప్రభుత్వ అండ



**మహిళల గౌరవాన్ని పెంచుతున్నాం**
**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 25 (జనం సాక్షి):** మహిళ అంటే కుటుంబానికి పునాది, సమాజానికి దిశానిర్దేశకురాలు. అటువంటి మహిళల జీవితాల్లో ఆత్మగౌరవం, ఆర్థిక స్థిరత్వం, భద్రతను నింపే లక్ష్యంతో కాంగ్రెస్ నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని 1539 మంది మహిళా సంఘాల సభ్యులకు రూ. 1,84,39,513 విలువైన వడ్డీలేని రుణాలను పంపిణీ చేశారు. ఈ రుణాలు మహిళల చిన్న వ్యాపారాలు, స్వయం ఉపాధి యూనిట్లు, కుటుంబ ఆర్థికాభివృద్ధికి బలమైన ఆధారంగా నిలుస్తాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మహిళా సంఘాలను నిర్లక్ష్యం చేసిన పాలకులు వడ్డీలేని రుణాల పంపిణీని నిలిపివేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల సంక్షేమాన్ని ప్రధాన అజెండాగా తీసుకుని వడ్డీలేని రుణాలను పునఃప్రారంభించిం దన్నారు. గత రెండు సంవత్సరాలలోనే జిల్లాలో మహిళలకు రూ. 20 కోట్ల మేర రుణాలు అందించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళల జీవితాల్లో విప్లవాత్మక మార్పు తీసుకువచ్చిందని తెలిపారు. దీని ద్వారా మహిళలు ఉపాధి, విద్య, వైద్య అవసరాల కోసం ధైర్యంగా ప్రయాణిస్తున్నారని, జిల్లాలోనే రూ. 1292 కోట్ల మేర లబ్ధి చేకూరడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ ద్వారా మహిళల గౌరవాన్ని మరింత పెంచామని, పద్దెనిమిది యేళ్ళు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గత పాలకుల హయాంలో మహిళలకు ఇచ్చిన చీరలను వ్యవసాయ పనులకు ఉపయోగించే స్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పాలనలో మహిళను కేవలం లబ్ధిదారుగా కాకుండా, కుటుంబ ఆర్థిక స్తంభంగా గౌరవిస్తున్నామని స్పష్టం చేశారు. మీరు మాకు ఓటు మాత్రమే కాదు, మా విజయం వెనుక ఉన్న శక్తి మీరే. మిమ్మల్ని మా కుటుంబ సభ్యుల్లా చూసుకోవడం మా బాధ్యత. మీ అభివృద్ధే మా పరిపాలన ధర్మంఅని ఎమ్మెల్యే భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం విశిష్ట విధానాలు అమలు చేస్తోందన్నారు. మహిళాసంఘం సభ్యురాలు పూజిత మాట్లాడుతూ 'బస్సు టికెట్ కొనే స్థితి నుంచి బస్సు యజమానులుగా మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే' అని అన్నారు. సభ్యురాలు సుమిత్ర మాట్లాడుతూ మహిళలకు ధైర్యంగా జీవించేందుకు అవసరమైన ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ గోనెల శ్రీనివాసులు, జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు శాంతన్న యాదవ్, డిఆర్డిఓ నర్సింహులు తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## చిన్న నీటి తరహా నీటి వనరుల గణనపై శిక్షణ

**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 25(జనం సాక్షి)** 7వ చిన్న నీటి తరహా నీటి వనరుల గణన పకడ్బందీ గా నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. ఏడవ చిన్న తరహా నీటి వనరుల గణనపై మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో గణకులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ. ఈ గణనకు 2023- 24 సంవత్సరం నకు ప్రామాణికంగా పేపర్ రహితముగా మొబైల్ యందు ప్రత్యేకముగా రూపొందించిన యాప్ ద్వారా గణన చేయడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమం గణకులకు గణాంక అధికారి రంగారావు శిక్షణ ఇవ్వడం జరిగింది. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ మాట్లాడుతూ ఈ గణనలో గణకులుగా వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, గ్రామ పరిపాలన అధికారులు, ఇతరులను తీసుకొని ఇట్టి గణనను నవంబర్ 25 నుండి డిసెంబర్ 20 వరకు నిర్వహించనున్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఐమావతి, గణాంక అధికారి నర్సింహులు, ఉప గణాంక అధికారులు, మండల గణాంక అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాలను ప్రారంభించిన మంత్రాలయ పీఠాధిపతులు



**మల్దకల్ నవంబర్ 25 (జనంసాక్షి)** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీశుభేంద్ర తీర్థ స్వామి చేతులమీదుగా ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాదరావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్వామీ జీకి పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో పూజలు నిర్వహించి బ్రహ్మోత్సవాల అఖండ జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. అపర తిరుపతిగా విలసిల్లే మల్దకల్ క్షేత్రంలో ప్రతి ఒక్కరు స్వామి వారిని దర్శించుకుని ముక్తిని పొందాలని స్వామీజీ కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో హైదరాబాదులో మాట్లాడి మల్దకల్ క్షేత్రానికి మరింత వైభవం తీసుకువచ్చేలా కృషి చేస్తానని స్వామీజీ తెలిపారు. అనంతరం స్వామీజీ భక్తులకు ఆశీస్సులు అందజేశారు. దిరేంద్ర దాస్, అరవింద రావు, ప్రహ్లాదచారి, చంద్రశేఖర రావు బాబురావు,మధుసూదన్ రెడ్డి,సీతారామరెడ్డి,చక్రధర్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు బాదామి శ్రీనివాసులు, మనసానీ నాగరాజు, వాల్మీకి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అక్రమాలను వెలికి తీసి జైలుకు పంపుతాం

**- రెండున్నర ఎకరాల భూ కబ్జా నిజం కదా?**
**- అక్రమాలపై ఎఫ్.ఆర్.లు చేయించాం : ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



**వనపర్తి బ్యూరో నవంబర్25 జనంసాక్షి** అవినీతి అక్రమాలకు పాల్పడ్డ నాయకులు జైలుకు వెళ్లడం ఖాయమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి 2వతేది వనపర్తి పర్యటనలో భాగంగా శంకుస్థాపన చేసిన సుమారు రూ. 2వేల 25 కోట్ల విలువగల అభివృద్ధి పనులకు(ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా స్కూల్,ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాల, 500 బెడెడ్ ప్రభుత్వ ఆసుపత్రి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, మహిళా పోలిటెక్నిక్ వాసతిగృహం) మంగళవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి మాటన అవినీతికి పాలుపడ్డారే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు.

నిన్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కాంగ్రెస్‌పై విమర్శించడం హాస్యాస్పదం అన్నారు. తాము ఎన్నికలకు ముందు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి చేసిన అవినీతి అక్రమాలు,భూకబ్జాలు,బీసీలపై పెట్టిన అక్రమ కేసులు కవిత ఉటంకించారో తప్ప కొత్తగా ఏమీ మాట్లాడలేదన్నారు. తామ అధికారంలోకి వస్తే అవినీతి అక్రమాలను బయటపెడతా మన్నమాటపై నిలబడ్డామన్నారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కబ్జాపెట్టిన 2.20ఎకరాలభూమిని, మహమాదాపూర్ శివారులో తాను అక్రమంగా వినియోగిస్తున్న ఉచిత విద్యుత్, నీటి సరఫరాను తాను అధికారంలోకి వచ్చిన వెంటనే తొలగించానన్నారు. పెద్దమందడి మండల, వెల్టూరు చెరువు అక్రమ నీటి దోపిడీని నిలువరించామని తెలిపారు.

పెద్దమనిషి,వారి దత్త పుత్రుల పై కేసులు నమోదు అయ్యాయని, సమయం వచ్చినప్పుడు వివరాలను బయటపెడాతమన్నారు. అనుచరుల కోరిక మేరకు సార్ ను జైలుకు పంపుతామన్నారు. పంచాయతీ(రూ. 100 కోట్లు), రోడ్ల భవనలు (రూ. 90 కోట్లు) శాఖల పరిధిలోని రహదారుల పనులకు టెండర్ల ప్రక్రియపూర్తి అయిన పనులను మొదలుపెడతామని ఎమ్మెల్యే తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ,తన అధికారం లోకి వచ్చిన రెండేళ్ల సమయంలో వనపర్తి నియోజకవర్గంలో మొత్తంగా 2వేల 2వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులను తెచ్చామని వివరించారు. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి విషయంలో గత తొమ్మిది సంవత్సరాల జరిగిన అభివృద్ధి, రెండున్నర సంవత్సరాలలో కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. తాను అవినీతి అక్రమాలకు పాల్పడుకుంటే దేవుని ఎదుట ప్రమాణం చేయాలని ఎమ్మెల్యే మెగా రెడ్డి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని డిమాండ్ చేశారు.

## గొల్లగూడెం అభివృద్ధికి కృషి చెయ్యండి సార్

**- జగ్గారెడ్డిని కలిసిన ధనా మల్లేష్**



**సంగారెడ్డి టౌన్ నవంబర్ 25 (జనం సాక్షి) :** సంగారెడ్డి పట్టణంలోని తొమ్మిదోవ వార్డు గొల్లగూడెం అభివృద్ధి పనులకు కృషిచేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి గొల్లగూడెంను అండర్ డ్రైనేజ్ సిసి రోడ్లు వివిధ అభివృద్ధికి కృషి చేయాలని మంగళవారం ధన మల్లేష్ జగ్గారెడ్డి ని మర్యాదగా పూర్వకంగా కలిసి విన్నవించారు. సానుకూలికంగా స్పందించిన జగ్గారెడ్డి.